జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php








సంపుటి 15 సంచిక 78 విశాఖపట్నం శుక్రవారం 25 నవంబరు 2022 8 పేజీలు వెల: 5.00


## వచ్చే వారం నుంచి సుప్రీంకోర్టులో నాలుగు కొత్త బెంచ్ లు: సీజేఐ



ఢిల్లీ,సుప్రీం కోర్టులో కొన్నిరకాల కేసులను మాత్రవే చూడటానికి సరికొత్త బెంచ్‌లను వచ్చే వారం నుంచి ఏర్పాటు చేస్తున్నారు. ఈ విషయాన్ని చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా జస్టిన్ డీవై చంద్రచూడ్ వెల్లడించారు. నాలుగు రకాల అంశాలకు సంబంధించి విచారణలు నిర్వహించేందుకు వచ్చే వారం నుంచి ఈ సరికొత్త బెంచ్‌లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. "సుప్రీం కోర్టులో నాలుగు ప్రత్యేక బెంచ్‌లు వచ్చే వారం నుంచి అందుబాటులోకి వస్తున్నాయి. ఇవి క్రిమినల్ అంశాలు, ప్రత్యక్ష-పరోక్ష పన్నులు, భూ సేకరణ, వాహన ప్రమాదాల క్లెయిమ్‌లు వంటి అంశాలను విచారించనున్నాయి" అని తెలిపారు. ఓ కేసుకు సంబంధించి అత్యవసరంగా విచారణ చేపట్టాలని ఓ న్యాయవాది చేసిన అభ్యర్థనకు సీజేఐ స్పందిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. వచ్చే వారం ఏర్పడే స్పెషల్ బెంచ్ ఎదుటకు ఆ కేసును తీసుకెళ్లాలని సూచించారు. తనకు తెలిసినంత వరకు జస్టిస్ సూర్యకాంత్ బెంచ్ భూసేకరణకు సంబంధించిన కేసులను విచారిస్తుందని వెల్లడించారు. ఇక ప్రత్యక్ష-పరోక్ష పన్నులకు సంబంధించిన కేసులను బుధ, శుక్రవారాల్లో స్పెషల్ బెంచ్ విచారించనుంది. ఈ కొత్త బెంచ్‌ల ఏర్పాటుతో పెండింగ్ కేసుల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని న్యాయశాఖ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## గృహనిర్మాణ శాఖపై జగన్ సమీక్ష



అమరావతి:గృహనిర్మాణ శాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష చేపట్టారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జగనన్న కాలనీలు, టిడ్కో హౌసింగ్ పనుల పురోగతిపై అధికారులతో చర్చిస్తున్నారు. ఈ సమావేశానికి గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, సీఎస్ సమీర్ శర్మ, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ దవులూరి దొరబాబు, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, గృహనిర్మాణశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, ఇంధనశాఖ స్పెషల్ సీఎస్ కె విజయానంద్, ఏపీ టిడ్కో ఎండీ సీహెచ్ శ్రీధర్, ఆర్థికశాఖ కార్యదర్శి కె వి వి సత్యనారాయణ, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి ఇంతియాజ్, గృహనిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి రాహుల్ పాండే ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## అనుమతిస్తారో.. అడ్డుకుంటారో చూస్తా: సీపీఐ నారాయణ



అమరావతి: తాను రిషికొండను సందర్శించకుండా ఆంక్షలు పెడుతున్నారని సీపీఐ నారాయణఆరోపించారు. రిషికొండ సందర్శనకు కోర్టు నుంచి అనుమతి తెచ్చుకున్నానని చెప్పారు. అనుమతి ఇవ్వాలన్న కోర్టు ఆదేశాలను ప్రభుత్వం ధిక్కరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను అందుబాటులో లేని సమయంలో సమాచారం ఇచ్చారని మండిపడ్డారు. రేపు రిషికొండను సందర్శిస్తా, అక్కడి దోపిడీని ప్రజలకు వివరిస్తానని స్పష్టం చేశారు. అనుమతిస్తారో.. అడ్డుకుంటారో చూస్తానని సీపీఐ నారాయణ సవాల్ విసిరారు.

## పులివెందులలో వైకాపాకు ఓటమి తప్పదు: చంద్రబాబు



అమరావతి: వచ్చే ఎన్నికల్లో వైకాపాకు 175 స్థానాల్లోనూ గుండు సున్నా తప్పదని తెదేపా అధినేత చంద్రబాబు జోస్యం చెప్పారు. ఆఖరికి సీఎం జగన్ సొంత నియోజకవర్గం పులివెందులోనూ ఓటమి తప్పదన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ఆక్వా రైతులతో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నడూ చూడని స్పందన ఇటీవల కర్నూలు పర్యటనలో చూశానని చంద్రబాబు చెప్పారు. పెద్ద ఎత్తున యువత, ప్రజలు తరలివచ్చారన్నారు. అందుకే వైకాపాలో ప్రకంపనలు ప్రారంభమయ్యాయని.. 8 మంది జిల్లాల అధ్యక్షుల్ని మార్చేశారని చెప్పారు.ఆక్వా రంగానికి తిరిగి పూర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు. పరిమితులు లేకుండా ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ రూ. 1.50కే ఇచ్చే బాధ్యత తమదని చెప్పారు. ఆక్వా రంగంలో జోన్, నాన్ జోన్ విధానాలకు స్వస్తి పలుకుతామన్నారు. సీడ్ ధరల్ని నియంత్రిస్తామని తెలిపారు. నీటి పన్ను, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటును పాత ధరలతోనే అమలు చేస్తామని స్పష్టం చేశారు. జనరేటర్లు వాడే అవకాశం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ విషయాలన్నీ తెదేపా ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరుస్తామని చెప్పారు.

## ఇప్పటం కూల్చివేతలపై ఏపీ హైకోర్టు సంచలన తీర్పు..

### పిటిషనర్లకు రూ.లక్ష చొప్పున జరిమానా..




అమరావతి: గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఇప్పటం గ్రామంలో ఇళ్ల కూల్చివేతలపై ఏపీలో రాజకీయాలు వేడెక్కిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బాధిత రైతులు హైకోర్టును కూడా ఆశ్రయించారు. 14 మంది రైతులు పిటీషన్లను దాఖలు చేశారు. వారందరికీ.. ఏపీ హైకోర్టు దిమ్మతిరిగే షాకిచ్చింది. ఇప్పటంలో కూల్చివేతల కేసును గురువారం విచారించిన ఏపీ హైకోర్టు పిటిషనర్లపై ఆగ్రహం వ్యక్తంచేసింది. కోర్టును పక్కదారి పట్టించారంటూ ఈ సందర్భంగా ఇప్పటం పిటిషనర్లకు జరిమానా విధించింది. ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున 14 మందికి జరిమానా విధిస్తూ ఉత్తర్వులు చేసింది. ఆక్రమణల కూల్చివేతలకు ముందే నోటీసులు ఇచ్చినా.. ఇవ్వలేదంటూ పిటిషనర్లు కోర్టును తప్పుదోవ పట్టించారని ధర్మాసనం అసహనం వ్యక్తంచేసింది. దీనిపై కూల్చివేతలపై గతంలో స్టే ఇచ్చిన కోర్టు.. తాజాగా.. విచారణ చేపట్టింది. ఇళ్ల కూల్చివేతల విషయంలో ప్రభుత్వం తమకు నోటీసులు ఇవ్వలేదంటూ పిటీషనర్లు హైకోర్టుకు వివరించారు. అయితే.. తాము నోటీసులు ఇచ్చిన తర్వాతే కూల్చివేసినట్లు ప్రభుత్వ తరపు న్యాయవాది ధర్మాసనానికి వివరించారు. దీంతో హైకోర్టు పిటీషనర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.కోర్టును పక్కదారి పట్టించారని ఈ సందర్భంగా ధర్మాసనం మండిపడింది. ఆక్రమణల కూల్చివేతలకు ముందే నోటీసులు ఇచ్చినా ఇవ్వలేదంటూ కోర్టును తప్పుదోవ పట్టించారని పేర్కొంది. నోటీసులు ఇచ్చారని రుజువు కావడంతో హైకోర్టు వారికి జరిమానా విధించడంతోపాటు పిటీషన్‌ను కొట్టివేసింది.

## సచిన్ పైలట్ ఎప్పటికీ సీఎం కాలేడు: అశోక్ గెహ్లాట్



జైపూర్: రాజస్థాన్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో అంతర్గత పోరు కొనసాగుతున్నది. సీఎం అశోక్ గెహ్లాట్ మరోసారి సచిన్ పైలట్‌పై మండిపడ్డారు. గురువారం ఎన్డీటీవీకి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చిన ఆయన సచిన్ పైలట్ నమ్మక ద్రోహి అని విమర్శించారు. ప్రభుత్వాన్ని కూల్చేందుకు ఆయనకు బీజేపీ నుంచి రూ.10 కోట్లు అందాయని ఆరోపించారు. అలాంటి ద్రోహి ఎప్పటికీ సీఎం కాలేడని దుయ్యబట్టారు. పది మంది ఎమ్మెల్యేల మద్దతు కూడా లేని వ్యక్తి పార్టీలో తిరుగుబాటుకు ప్రయత్నించాడని, కాంగ్రెస్‌కు నమ్మక ద్రోహం చేశాడని ఆరోపించారు. అలాంటి సచిన్ పైలట్‌ను కాంగ్రెస్ అధిష్టానం సీఎంగా చేయబోదని అన్నారు. ఆయనను సీఎంగా చేస్తున్నారన్న వదంతుల వల్లనే తన వర్గం ఎమ్మెల్యేలు ఆగ్రహంతో ఎదురుతిరిగినట్లు చెప్పారు.కాగా, సచిన్ పైలట్‌కు బీజేపీతో సంబంధాలున్నాయని సీఎం అశోక్ గెహ్లాట్ ఆరోపించారు. ఇద్దరు కేంద్ర మంత్రులైన అమిత్ షా, ధర్మేంద్ర ప్రధాన్‌ను ఆయన ఢిల్లీలో కలిశారని తెలిపారు. సచిన్ పైలట్ వర్గం ఎమ్మెల్యేల్లో కొందరికి రూ.5 కోట్లు, మరికొందరికి రూ.10 కోట్లు ముట్టాయని ఆరోపించారు. ఢిల్లీలోని బీజేపీ కార్యాలయం నుంచి ఆ డబ్బులు అందాయని, పైలట్ శిబిరాన్ని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సందర్శించారని చెప్పారు. ఇదంతా బీజేపీ చేస్తున్నదని, రూ.10 కోట్లు పంపిణీ చేసిందని ఆయన ఆరోపించారు. దీనికి సంబంధించి తన వద్ద ఆధారాలు ఉన్నాయని అన్నారు. సచిన్ పైలట్‌ను సీఎంగా చేస్తే రాజస్థాన్ ప్రజలు ఆమోదించరంటూ ఆయనపై తన ఆక్రోశాన్ని మరోసారి వెళ్లగక్కారు.

ఏడాదిన్నర ముందే వేడెక్కుతున్న దేశం!


(వివరాలు 4లో..)


## మెరుపు వేగంతో అరుణ్‌గోయల్ ఫైల్ క్లియరైంది: సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: కేంద్ర ఎన్నికల కమిషనర్‌గా అరుణ్ గోయల్ నియామకానికి సంబంధించిన ఫైల్ మెరుపు వేగంతో క్లియర్ అయినట్లు ఇవాళ సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. 1985వ ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అరుణ్ గోయల్‌ను ఇటీవల కేంద్ర ఎన్నికల కమిషనర్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఎన్నికల సంఘంలో ఉన్న ఖాళీ మే 15వ తేదీన ఏర్పడిందని, కానీ నవంబర్‌లో ఎందుకు ప్రభుత్వం అంత దూకుడు ప్రదర్శించిందని, ఒకే రోజు క్లియరెన్స్ ఇచ్చారు, అదే రోజు నోటిఫికేషన్ జారీ చేశారని, ఆ రోజే ఎందుకు ఆమోదించారని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. కనీసం ఆయన ఫైల్ క్లియరెన్స్ కోసం 24 గంటల సమయం కూడా పట్టలేదని కోర్టు తెలిపింది. గోయల్ ఫైల్ మెరుపువేగంతో వెళ్లిందని, దీన్ని మీరు ఎలా సమర్థిస్తారని ధర్మాసనం ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఎన్నికల కమిషనర్ల ఏర్పాటు కోసం స్వతంత్ర్య వ్యవస్థ కావాలని వేసిన పిటిషన్‌పై గత రెండు రోజుల నుంచి అయిదుగురు సభ్యుల సుప్రీం ధర్మాసనం విచారణ చేపడుతున్న విషయం తెలిసిందే.

## టార్గెట్ 2024... లోక్‌సభ ఎన్నికల్లో కన్నౌజ్ నుంచి పోటీ చేస్తా : అఖిలేష్ యాదవ్



లక్నో : 2024 లోక్‌సభ ఎన్నికల్లో కన్నౌజ్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని ఎస్‌పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ గురువారం ప్రకటించారు. ఖాళీగా కూర్చుని తానేం చేస్తానని, తాను ఎన్నికల్లో పోరాడతానని, ఎన్నికల్లో పోటీ చేయడం తమ విధి అని యూపీ మాజీ సీఎం పేర్కొన్నారు.తొలిసారి తాను ఎన్నికల్లో పోటీ చేసిన నియోజకవర్గం నుంచే బరిలో ఉంటానని, ఇది పార్టీ తుది నిర్ణయమని అఖిలేష్ వెల్లడించారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో అఖిలేష్ యాదవ్ భార్య డింపుల్ యాదవ్‌పై బీజేపీ అభ్యర్థి సుబ్రత్ పాఠక్ 12,353 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఇక 2012లో యూపీ సీఎం బాధ్యతలు చేపట్టేందుకు అఖిలేష్ యాదవ్ రాజీనామా చేసినప్పటి నుంచి కన్నౌజ్‌లో పార్టీ వ్యవహారాలను డింపుల్ యాదవ్ పర్యవేక్షిస్తున్నారు.ఇక 2009లో అఖిలేష్ యాదవ్ కన్నౌజ్, ఫిరోజాబాద్ రెండు లోక్‌సభ స్థానాల్లోనూ విజయం సాధించారు. కాగా ఎస్ చీఫ్ ములాయం సింగ్ యాదవ్ మరణంతో ఖాళీ అయిన మొయిన్‌పురి లోక్‌సభ ఉప ఎన్నికల్లో డింపుల్ యాదవ్‌ను తమ పార్టీ అభ్యర్థిగా ఎస్‌పీ బరిలో నిలిపింది.




# ఈ ప్రభుత్వంలో ప్రైవేటు భూములకు మిషనరీ భూములకు రక్షణ లేకుండా పోయింది: పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. నవంబర్ 24 (ప్రజా పాలన ప్రతినిధి): ఈ ప్రభుత్వంలో ప్రైవేటు భూములకు మిషనరీ భూములకు రక్షణ లేకుండా పోయిందని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఘాటుగా విమర్శించారు.పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి.వి ఆంజనేయులు గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జి.వి మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో రెవెన్యూ శాఖలో కొత్త చట్టాన్ని తీసుకొచ్చి ప్రభుత్వ, మిషినరి భూముల్ని ఆన్లైన్ పద్ధతి తీసుకోచ్చి రక్షణ కల్పించారని, ఈ వైసిపి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ, మిషినరి భూములతో పాటు ప్రయివేట్ భూములకు కూడా రక్షణ లేకుండా పోయిందన్నారు. ఈ వైసిపి ప్రభుత్వం లో భూకబ్జా దారులు పెరిగిపోయారని, ముఖ్యంగా విశాఖపట్నంలో ప్రయివేట్ భూములను దోచుకుంటున్నారని, సామాన్య ప్రజలకు కూడా రక్షణ లేకుండా పోయిందన్నారు. ఈ వైసిపి ప్రభుత్వం ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములున్నాయో, ఏ ఏ సర్వే నెంబర్ల మీద ఉన్నాయో వెతికి తాకట్టు పెట్టాలని ప్రభుత్వ వేచి చూస్తుందని, ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ఈ దుర్మార్గ ప్రభుత్వాని కి ప్రజలు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బొల్లాపల్లి మండలం లో బినామీల పేర్ల మీద కొన్ని వందల ఎకరాల ప్రభుత్వ భూములను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు కట్టుబెటుతున్నారని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఈ దోచుకున్న భూములన్నీ బయటకు తీస్తాం అన్నారు. రాష్ట్రం లో ఎక్కడ చునిన అవినీతి కుంభకోణాలు భూకబ్జాలు, లిక్కర్ స్కామ్ ల తో పాటు, గంజాయి, హెరాయిన్ కి ఈ రాష్ట్రం హెడ్ క్వార్టర్ గా మారాయని, ఈ ముఠాలకి తాడేపల్లి హెడ్ క్వార్టర్ గా మారిందని, వీరికి ప్రజల ఆరోగ్యాలతో సంభంధం లేదని కేవలం వేల కోట్ల సంపాదనే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం బయట పడుతుందనే ఫోన్ పోయిందని కొత్త డ్రామాకి తెరతీశారని, ఫోన్ పోయిందని ఇప్పుడు విజయసాయి రెడ్డి చెప్పేవన్ని కట్టు కథలేనాని, మీరు చెప్పే కట్టుకథలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, కాబట్టి ఈడి దీని మీద సమగ్ర దర్యాప్తు చేసి ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఎవరెవరు ఉన్నారో బయటపెట్టాలని తెలుగుదేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్ బాబు, పల్నాడు జుల్లా ఉపాధ్యక్షులు వేమల వెంకట సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, పిడుగురాళ్ల మండల పార్టీ అధ్యక్షులు గండికోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఇక నుంచి వెలుగు పర్యవేక్షణలో బోధనేతర పనులు



బుచ్చి టౌన్ ప్రజా పాలన ప్రతినిధి::బుచ్చి మండలం విద్యాశాఖ అధికారులు దిలిఫ్ కుమార్ వెలుగుప్రాజెక్టు సిబ్బంది లలిత రెడ్డి తో కలసి విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖకు సంబంధించిన నాడు- నేడు పనులు, విద్యా కానుకలు పంపిణీ, అమ్మఒడి, మధ్యాహ్నభోజన పథకం అమలు తీరుపై వెలుగు ఏపీఎంలే పర్యవేక్షిస్తారని తెలియజేశారు.అయితే గతంలో బోధనేతర పనులను మండల స్థాయిలో ఉండే మండల విద్యాశాఖాధికారి(ఎంఈవో) ఒక్కరే పర్యవేక్షించేవారు. ఈ నేపథ్యంలో మండలానికి మరో ఎంఈవోను నియమించాలని ప్రభుత్వం గతంలో భావించింది. అయితే దానిపై విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నుంచి వ్యతిరేకత రావడంతో రెండో ఎంఈవోల నియామకానికి ప్రభుత్వం తాత్కాలికంగా బ్రేక్ వేసింది. దీంతో ప్రత్యామ్నాయంగా వెలుగు ఏపీఎంలను మండల పర్యవేక్షకులుగా నియమిస్తున్నారు.

## పాత సామాన్ల అంగడిలో స్థానికుల ఇక్కట్లు



బుచ్చి టౌన్ ప్రజా పాలన ప్రతినిధి::బుచ్చిరెడ్డి పాళెం నగరంలోని ముంబైరోడ్డులో గల పాత ఇనుప అంగడి అక్కడ స్థానికులనం తీవ్ర ఇబ్బందులు గురిచేస్తుంది.ఇక వివరాల్లోకి వెళితే ఒక వైపు మసీద్ మరో వైపు పాఠశాల మధ్యలో ఇనుప అంగడి నిత్యం విద్యార్థులు, భక్తులు రాకపోకలు సాగిస్తు రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఇనుప అంగడి కొరకరాని కొయ్యలా తయారైంది.అంతేకాక అక్కడ ఇనుప వ్యర్థాలు పెద్ద ఎత్తున రోడ్డుపై వేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అక్కడ స్థానికులు వాపోతున్నారు.అంతేకాగా పెద్ద శబ్దాలతో మారి వాహనాలతో పెద్ద ఎత్తున శబ్దకాలుష్య ఏర్పడుతుంది.ఎన్ని సార్లు షాపు యజమానులకు తెలియజేసిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ నిర్లక్ష్య వైఖరి కనపరుస్తున్నారు.దింతో చేసేది ఏమి లేక పాలుపోని స్థితిలో స్థానికులు సమస్యను నగర కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.దింతో కమిషనర్ సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కర దిశగా బాధితులకు భరోసా ఇచ్చారు.దింతో స్థానికులు వినతి పత్రం సమర్పించారు.విలైనంత త్వరలో సమస్యకు పరిష్కారం చూపాలని విద్యార్థులకు వాహనదారులకు మసీదు కు వెళ్ళే భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని కోరారు.

## మంచి నాయకుడికి మరోసారి అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చిన జగన్‌కి కృతజ్ఞతలు...



. ఎన్టీఆర్ జిల్లా ప్రజా పాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ పార్టీ అధ్యక్షులుగా రెండో సారి నియమితులైన దేవాదాయ శాఖ మాజీ మంత్రి వర్యులు వెలంపల్లి శ్రీనివాస్ కి ఒక ప్రకటన ద్వారా అభినందనలు తెలియ చేస్తున్నాను. రెండు సార్లు ఎమ్మెల్యే గా ఒక సారి మంత్రిగా పనిచేసిన అనుభవం పార్టీని సమర్థవంతంగా నడపగలరు అనే నమ్మకం విశ్వాసంతో జిల్లా పార్టీ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాను.2024లో రాబోయే ఎన్నికల్లో ఎన్టీఆర్ జిల్లా లో ఉన్నా ఏడు అసెంబ్లీ అభ్యర్థులను పార్లమెంట్ అభ్యర్దిని గెలిపించి సీఎం నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను వెలంపల్లి శ్రీనివాస్ నెరవేర్చ గలరు అని తెలియ చేస్తున్నాను.... ఆకుల శ్రీనివాస కుమార్..

## బీసీలకు ఆదరణ ఏది..?: పాదయాత్రలో జ్యోతుల నవీన్



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం: కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ గోకవరం మండలం లో ఆరవ రోజు పాదయాత్ర కాకినాడ జిల్లా వాణిజ్య విభాగం సెక్రెటరీ జగ్గంపేట నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు బత్తుల సత్తిబాబు ఇంటి వద్ద ప్రారంభమైన యాత్ర మిగిలిన గోకవరం టౌన్, డ్రైవర్స్ కాలనీ, టీచర్స్ కాలనీ సంజీవ్ నగర్ లలో సాగింది. జననీరాజనాల మధ్య జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తుచూపుతు సాగింది. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కులవృత్తులను ప్రోత్సహిస్తూ బీసీలకు ఆదరణ పథకం ఏర్పాటు చేసి వారికి తోపుడు బళ్ళు, వాషింగ్ మిషన్లు, సెలూన్ షాపులు వంటి అనేక రకాల వస్తువులు అందజేయడం జరిగిందని. కానీ ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు అయినా బీసీలకు ఆదరణ పథకం ఎత్తివేసి అన్యాయం చేసిందని బీసీ కార్పొరేషన్ విచ్ఛిన్నం చేస్తూ కులానికో కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆఫీసులు లేకుండా కూర్చోవడానికి కుర్చీ లేకుండా బీసీలను అన్యాయం చేసిందని బీసీ యువకులకు ఉద్యోగాలు లేక స్వయం ఉపాధి కల్పనకు బీసీ కార్పొరేషన్ లో నిధులు లేక ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉంగరాల రాము మంగరౌతూ రామకృష్ణ, కన్నబాబు, పాలూరి బోసు బాబు, బత్తుల సత్తిబాబు, కొమరం శ్రావణి, ఈది అశోక్, గునిపే భరత్, పోసిన ప్రసాద్, సత్యం పెద్దబ్బులు నారా ప్రసాద్ బాదంపూడి ప్రకాష్ పప్పు రాఘవులు జాజుల అవతారం, రాయవరపు శ్రీనివాసరావు, పులపర్తి బుజ్జి, చింతల రామకృష్ణ, , బదిరెడ్డి అచ్చన్న దొర,ఎస్ బాబు, పిల్ల అర్జున్ సారథి, ఆచంట రాజు, మింది నరేంద్ర, మలిరెడ్డి వెంకట శ్రీధర్ సిరి సాలపు నల మహారాజు, మేడిశెట్టి వీరబాబు, చీకట్ల వెంకటేష్, పాలాడి శ్రీనివాసరావు, ద్వారపూడి శ్రీను, ఆకుల కాశి, అడబాల సింగరయ్య, గోకవరం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పిల్లలకు ఉచితంగా సాయంత్రంపూట బడులు ప్రారంభం.: అధ్యక్షులు మునిశేఖర్



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి : యువ నేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పేడు మండలం చిందేపల్లి ఎస్టీ కాలనీకి చెందిన గిరిజన పిల్లలకు ఉచితంగా ట్యూషన్లు ప్రారంభించామని యువ నేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మధురాంతకం మునిశేఖర్.కన్వీనర్ హనుమంత్ నాయక్ లు తెలిపారు.ఈ సందర్భంగా మునిశేఖర్ హనుమంత్ నాయక్ లు మాట్లాడుతూ గిరిజనులకు విద్యను అందిచాలనేదే మా లక్ష్యం అని తెలిపారు. అందులో భాగంగానే చిందేపల్లి ఎస్టీ కాలనీలో సాయంత్రం పూట బడులు ప్రారంభించామని తెలిపారు. అలాగే శ్రీకాళహస్తి నియెజక వర్గంలోని అన్నీ మండలాలకు సంబంధించిన ఎస్టీ కాలనీలను సందర్శించి అక్కడ వారికి విద్య పైన అవగాహన కలిగించి ట్యూషన్లు ప్రారంభిస్తామని తెలిపారు. గిరిజనులు విద్యలో రాణించి భవిష్యత్తులో మంచి స్థాయిలో ఎదగాలనేదే యువ నేస్తం అసోసియేషన్ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిందేపల్లి సర్పంచ్ పెంచులయ్య. మాజీ సర్పంచ్ వెంకటయ్య. ఈశ్వరయ్య.టీచర్ లక్ష్మి.సుమన్.సుబ్రమణ్యం లక్ష్మయ్య. వెంకటయ్య, పెద్దబ్బా, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారిణికి వాకర్స్ అసోసియేషన్ చేయూత



చీరాల, నవంబర్ 24, ప్రజా పాలన : చీరాల ఎన్.ఆర్.అండ్ పి.ఎం. హైస్కూల్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఇంటర్ 2వ సంవత్సరం చదువుతున్న పాలవలస మహాలక్ష్మీ అనే పేద విద్యార్థినికి, వాకర్స్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో, రూ.5,500/- లు స్పోర్ట్స్ ఆర్టికల్స్ కొనుగోలు కై ఆర్థిక సహాయం అందజేశారు. క్రీడాకారిణి గా అథ్లెటిక్స్ లో రాణిస్తూ, జూనియర్ విభాగంలో రన్నింగ్,లాంగ్ జంప్ లలో పసిడి పతకాలు సాధించటం అభినందనీయ మన్నారు.క్రీడలలో మంచి నైపుణ్యంతో రాణించి, పట్టణానికి మంచి పేరు తీసుకు రావాలని అన్నారు.కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అమరా వీరాంజ నేయులు, పోలుదాసు రామ కృష్ణ, వలివేటి మురళీకృష్ణ, మామిడాల శ్రీనివాసరావు, దేగల తిరుపతిరావు, డి.వి. సురేష్,యం.యస్, పి.వెంకట స్వామి, జగన్మోహనరావు, చారుగుళ్ళ ప్రసాద్, రమేష్, పూర్ణచంద్ర రావు,శివాజీ, వాకింగ్ మిత్రులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి..

పిఠాపురం, : రైతులు పండించిన ధాన్యం ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి ఆ రైతులను ఆదుకోవాలంటూ వ్యవసాయ శాఖ అధికారికి గురువారం జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్ వినతిపత్రం సమర్పించారు.పిఠాపురం నియోజకవర్గంలో రైతుల సమస్యలపై అదేవిధంగా రైతుల పండించిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని రైతులను కాపాడాలనే నినాదంతో వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలో రైతుల పడుతున్న పలు సమస్యల గురించి సంబంధిత అధికారితో మాట్లాడి వినతి పత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ పిల్లా శ్రీధర్ మీడియాతో మాట్లాడుతూ..రైతులు పండించిన పంట పొలాల్లోనే ఉండిపోయిందని వాతావరణం కుడా వర్షాలు పడేట్టలు వుండాడంతో రైతులు ఆందోళన పడుతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు.వర్షం వచ్చినా దాచుకోవడానికి కనీసం సదుపాయాలు కుడా ప్రభుత్వం కలిపించలేదని, కనీసం బరకాలు కూడా లేనిపరిస్థితిలో కొంతమంది రైతులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే రైతులకు పంటను కాపాడుకోవడానికి బరకాలు సబ్సిడీ మీద ఇప్పించాలని, కొన్న ధాన్యానికి వారం రోజులు లోపే డబ్బులను రైతులకు ఖాతాలోకి జమ చేయాలని జనసేన పార్టీ నుండి డాక్టర్ పిల్లా శ్రీధర్ డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన, బిజెపి నాయకులు, జన సైనికులు పాల్గొనడం జరిగింది.

## నేడు విస్సన్నపేటకు తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి

విస్సన్నపేట,ప్రజాపాలన ప్రతినిధి: విస్సన్నపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈ నెల 25వ తేదీ శుక్రవారం జరిగే సర్వసభ్య సమావేశంకు తిరువూరు ఎమ్మెల్యే కె. రక్షణ నిధి హాజరుకానున్నట్లు ఏం.పి.పి పిల్లి.మేరీ వనజాక్షి తెలిపారు. అనంతరం విస్సన్నపేట టౌన్లో 1,2,3%ఉ%4 వ సచివాలయంల పరిధిలో సి.సి.రహదారులు నిర్మాణానికి, చంద్రుపట్ల గ్రామంలో రక్షిత మంచినీటి సరఫరా ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు ఆమె తెలిపారు.

## పవని భానుచంద్ర కు మెమెంటో అందజేస్తున్న డిఇఓ రామారావు



చీరాల, నవంబర్ 24, ప్రజా పాలన : జాతీయ బాలల సైన్సు కాంగ్రెస్ జిల్లాస్థాయి పోటీలు బాపట్ల మున్సిపల్ హైస్కూల్ లో ఈనెల 29వ తేదీన జరుగుతాయని జిల్లా విద్యాశాఖ అధికారి పివిజే రామారావు గురువారం తెలిపారు. 'ఆరోగ్యం మరియు శ్రేయస్సు కోసం, పర్యావరణ వ్యవస్థను అర్థం చేసుకోవడం' అనే అంశంపై, ఇప్పటికే ప్రాజెక్టులను పూర్తిచేసిన విద్యార్థులు, ఈ పోటీలలో పాల్గొనాలన్నారు. విద్యార్థులు తమ వెంట వారు తయారు చేసిన ప్రాజెక్టు పుస్తకాలు, లాగ్ బుక్, సర్వే పుస్తకాలు, చార్టులు తెచ్చుకోవాలని తెలిపారు.పూర్తి వివరాలకై, సైన్స్ జిల్లా కో ఆర్డినేటర్ పవని భాను చంద్రమూర్తి(సెల్ నెంబర్ 8121445688)ని సంప్రదించాలన్నారు.

## నూజివీడు ట్రిపుల్ ఐటీ లో ఈనెల 27న ఆఖరి కౌన్సిలింగ్




నూజివీడు నవంబర్ 24 ప్రజాపాలన ప్రతినిధి:నూజివీడు ట్రిపుల్ ఐటీ లో ఈ నెల 27న 4 వ విడత అడ్మిషన్ల కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు రాజీవ్ గాంధీ సాంకేతిక వైజ్ఞానిక విశ్వవిద్యాలయం( ఆర్ జి యు కె టి) ఛాన్సలర్ ఆచార్య కె సి రెడ్డి తెలిపారు. నూజివీడు ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో గురువారం కేసి రెడ్డి మాట్లాడుతూ వెయిటింగ్ లిస్ట్, వివిధ కేటగిరీలకు చెందిన అభ్యర్థులు కౌన్సిలింగ్ కు హాజరు కావాలన్నారు. విశ్వవిద్యాలయ అధికారిక www.rgukt.in వెబ్సైట్లో విద్యార్థులకు కాల్ లెటర్లు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. ఇదే ఆఖరి కౌన్సిలింగ్ అని ఆర్జీయూకేటీ ఛాన్సలర్ డాక్టర్ కె సి రెడ్డి తెలిపారు. ఈ సదవకాశాన్ని అర్హత కలిగిన విద్యార్థులందరూ వినియోగించుకొని తమ బంగారు భవితకు బాటలు వేసుకోవాలన్నారు.

## ప్రభుత్వ స్కూళ్లను తనిఖీచేసిన ఏం.పి.డి.ఓ



విస్సన్నపేట,ప్రజాపాలన ప్రతినిధి: విస్సన్నపేట మండల పరిధిలోని కొందపర్వ,చంద్రుపట్ల. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ బడులను ఏం.పి.డి.ఓ ఎస్.వెంకట రమణ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం పదార్థాలను తనిఖీ చేశారు. నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని ఆమె సూచించారు. విద్యార్థినుల భద్రత విషయంలో జాగర్తలు పాటించాలని అన్నారు.

## రూ.5 లక్షల విలువ చేసే కోడి కత్తులు స్వాధీనం




విస్సన్నపేట, ప్రజాపాలన ప్రతినిధి :సంక్రాంతి పన్ పురస్కరించుకొని కోడి పందాలు నిమిత్తం రూ.5లక్షల విలువ చేసే కోడి కత్తులను తయారు చేస్తుండగా తిరువూరు సి. ఐ ధర్మరాజు,ఎస్. ఐ కిషోర్ అధ్వర్యంలో అకస్మిక దాడు చేసి వాటిని స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఏ.సి.పి ఏం.రమేశ్ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. 7 గురు ముద్దాయిలకు అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు ఆయన తెలిపారు.

## సారా కేసులలో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి. జగ్గంపేట మండలంలోని జె కొత్తూరు, మల్లిసాల గ్రామాల్లో నాటుసారా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు. నాటుసారా తరలిస్తుండగా జె. కొత్తూరు గ్రామానికి చెందిన గుత్తుల రాఘవ 5లీటర్లు, దాకా యరకయ్య 5 లీటర్ల సారాను తరలిస్తుండగా పోలీసులు వచ్చిన సమాచారం మేరకు బుధవారం ఎస్సై రఘునాథరావు తమ సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో వేరు,వేరు ప్రాంతాలలో సారా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని ,వారిద్దరి వద్ద పది లీటర్ల సారాన స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

## రాష్ట్రంలోని ముఖ్య యువ నేతలతో భేటీ అయిన నారా లోకేష్



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.అమరావతి కాకినాడ జిల్లా నవంబర్ 23: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని మంగళగిరిలోని ఆయన నివాసంలో రాష్ట్రంలోని ముఖ్య యువ నేతలతో భేటీ అయ్యారు. కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ తో పలు అంశాలపై చర్చించారు. నియోజవర్గంలోని గోకవరం మండలం పాదయాత్ర పై ఆరా తీశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ వచ్చే ఏడాది జనవరిలో లోకేష్ చేపట్టనున్న పాదయాత్ర తదితర అంశాల గురించి మాట్లాడుకున్నామని జగ్గంపేట నియోజకవర్గం లో చేస్తున్న పాదయాత్ర, వివిధ కార్యక్రమాల గురించి లోకేష్ కు వివరించానని తెలియజేశారు. ఓటరు జాబితా వేరిఫికేషన్, నియోజవర్గంలో ప్రజా సమస్యలు పరిష్కారం తదితర విషయాలను ఆయనకు వివరించారు. జనవరిలో చేపట్టే పాదయాత్రలో యువత అంతా తమ వెంటే ఉంటామని లోకేష్ తో నవీన్అన్నారు. వీటిపై స్పందించిన నారా లోకేష్ మాట్లాడుతూ పార్టీ కోసం పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. 2024లో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేయడమే మన ముందున్న లక్ష్యమని లోకేష్ అన్నారు.

## భారత్ రాజ్యంగ ఆమోద మహోత్సవ సభకు తరలి రండి



గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి: - నవంబర్ 26వ తేదీన గుంటూరు అంబేద్కర్ భవన్ లో భారత్ రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ కార్యక్రమానికి అందరు భాగస్వామ్యం కావాలని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ పిలుపు నిచ్చారు.బుధవారం భారతరాజ్యా ంగ ఆమోద మహోత్సవ కర పత్రాలను భీమ్ భారత్ కార్యాలయం లో రిలీజ్ చేశారు.ప్రకాష్ మాట్లాడుతూ అణ గారిన కులాల హక్కుల పరిరక్షణ కై భారత రాజ్యాంగాన్ని భారత దేశంలోని ప్రతి పౌరులు రాజ్యాంగానికి ఉన్న ప్రాధాన్యత ను తెలుసు కోవలసిన అవసరం ఉందని ఆయన తెలిపారు.రాజ్యాంగం రూపాంతరం చెంది 73 ఏండ్లు గడుస్తున్న నానాటికీ పెత్తందారులు దళితులకు విధ్య, ఉపాధి అవకాశాలను దూరం చేస్తు కొన్ని వర్గాలపై హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తూ అణగారిన జాతుల కు రాజ్యాంగం కల్పించిన ఓట్ల ద్వారానే ఆధిపత్య కులాలకు గుణపాఠం చెప్పగలమని పాగళ్ళ ప్రకాష్ తెలిపారు. . . . . . . . శనివారము గుంటూరు ఏసి కళాశాల ఎదురు అంబేద్కర్ ప్రాంగణంలోని ఎస్సి ఎస్టీ హాల్ లో సాయంత్రం 3. 30గంటల భారత్ రాజ్యాంగ మహోత్సవ సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రజా కవి వాగ్గేయకారుడు డాక్టర్.జైభీమ్ బాలకృష్ణ, ప్రముఖ హైకోర్టు న్యాయవాది బహుజన సామాజిక పొలిటికల్ సెంటర్ కన్వీనర్ వెంగళ కోటేశ్వరరావు వైకే.రిటైర్డ్ డి.ఐ.జి.బాలస్వామి , ప్రముఖ మేధావులు పాల్గొని రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ ను ప్రజలకు తెలియపరుస్తారని పాగళ్ళ ప్రకాష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ ఎస్టీ లేబర్ బోర్డు మెంబర్ జొన్నలగడ్డ శ్రీకాంత్, భీమ్ సేనా సేవా దళ్ నల్లపు నీలాంబరం, రిపబ్లికన్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విప్పర్ల.ముత్తయ్య.భీమ్ భారత్ రాష్ట్ర,జిల్లా నాయకులు జెల్లీ మోహన్, రావినూతల కమల కుమారి, దొడ్డ ప్రసాద్, ఎస్కే.బాజీ.పసుమర్తి.రమేష్ , దళిత నాయకులు బత్తుల.

## విద్యుత్ ఘాతంతో తల్లి, కొడుకు మృతి



కారంపూడి..నవంబర్24..ప్రజాపాలన... ప్రతినిధి... స్థానిక ఇందిరానగర్ కాలనీలో విద్యుత్ ఘాతంతో అంగడి నాగమ్మ (50) అంగడి రామ కోటేశ్వరరావు (30) మృతి చెందారు నివాస గృహంలో బట్టలు ఆరవేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది మృతుడు రామకోటేశ్వరావుకు ఇద్దరు పిల్లలు కలిగి ఉన్నారు ఒకే కుటుంబంలో ఇద్దరు చనిపోవడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన కారంపూడి ఎస్సై రామాంజనేయులు కేసు నమోద్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పల్నాటి వీరులు తిరుణాల రెండవ రోజు రాయబారం ఘట్టం



కారంపూడి...నవంబర్24...ప్రజాపాలన... ప్రతినిధి....పల్నాటి వీరుల ఆరాధనోత్సవాలలో రెండవ రోజైన గురువారం రాయబార ఘట్టాన్ని నిర్వహించారు. ఉదయం వివిధ ప్రాంతాల నుంచి వీర్లదేవాలయం చేరిన కోణతలను నాగులేరు గంగదారి మాడుగులో పవిత్ర స్నానాలు చేయించి ప్రత్యేకంగా అలంకరించారు. వీర్ల దేవాలయంలో ఆచారాన్ని నిర్వహించి గ్రామోత్సవంగా చెన్నెకేశవస్వామి దేవాలయం, బ్రహ్మనాయుడి విగ్రహం, అంకాళమ్మ దేవాలయలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ ప్రాంతాలలో కత్తి సేవతో విరచారాన్ని ఆచరవంతులు చేపట్టారు. గోవిందా గోవిందా అంటూ పదునైన కత్తులను ఒంటి పై మోదుకుంటూ వీరులను స్మరిస్తూ కన్నీటి పర్యాంతమయ్యారు. అనంతరం గ్రామోత్సవంగా పిఠాధిపతి పిడుగు. తరుణ్ చెన్నకేశవ అయ్యవారి ఇంటికి చేరి ఆచారం చేపట్టి అయన ఆశీర్వచనలు తీసుకొని వీర్లదేవాలయం చేరారు. సాయంత్రం వీర్లదేవాలయం ప్రాంగణంలోని కథా మండపంలో బ్రహ్మన్న పాత్రలో పిఠాధిపతి ఆశీనులయ్యారు. రాయబార ఘట్టన్ని ఆలపించగా ఆచరవంతులు అప్పటి సంఘటనలను గుర్తు చేసుకుంటూ ఆగ్రహంతో ఉగిపోయారు. అలనాడు కోడిపోరులో రాజ్యాన్ని కోల్పోయి అరణ్యవాసం ముగించుకొని మాచర్ల రాజ్యాన్ని మాలిదేవులకు తిరిగి ఇవ్వాలని బ్రహ్మానాయుడి దూతగా గురజాల రాజు నాలాగాముడి వద్ద ఆయన అల్లుడైన అలరాజు వెళ్తాడు. అల్లుడి మాట విని రాజ్యాన్ని తిరిగిస్తాడన్నా అనుమానంతో నాగమ్మ చర్లగుడిపాడు వద్ద తంబళ్ల జీయ్యర్ తో విషపుష్పలను ఇప్పించి అలరాజును వదిస్తుంది. దీనితో పల్నాటి యుద్ధం అనివార్యమవుతుంది. ఈ ఘట్టన్ని విరాచరవంతులు వీర్ల దేవాలయం ప్రాంగణంలో రాత్రి వేళ ఆలపించారు దీనితో రాయబార ఘట్టం ముగిసింది.

## శత్రువుని సైతం ప్రేమించే మనసు క్రైస్తవులకే ఉంటుంది



పల్నాడు జిల్లా .నరసరావుపేట. నవంబర్ 24 .(ప్రజాపాలన ప్రతినిధి): శత్రువు ని సైతం ప్రేమించే మనసు క్రైస్తవులకే ఉంటుందని క్రిస్మన్ అంటే పేదలకు సహాయం చేయడమేనని క్రిస్టమస్ అంటే ప్రతి కుటుంబం సంతోషం గా ఉండటమేనని బాప్టిస్ట్ చర్చి కమిటీ వారు అన్నారు గురువారం మేరీ కల్చరల్ బాప్టిస్ట్ చర్చి వారు క్రిస్మస్ సందర్భంగా గురువారం వృద్ధులకు బియ్యం పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్టమస్ వచ్చిందంటే ప్రతి కుటుంబం సంతోషంగా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు క్రిస్టమస్ సంతోషం ప్రతి కుటుంబానికి కలగాలని అన్నారు ప్రతి వ్యక్తి ఇతరులకు సహాయం చేయడమే ఏసుప్రభు చెప్పిన నీతి అని అన్నారు శత్రునైన ప్రేమించే గుణం ఒక క్రైస్తవులకే ఉంటుందని, ప్రతి క్రైస్తవుడు ప్రేమ అనురాగాలతో చేసుకొనే పండగ క్రిస్మస్ పండుగని అన్నారు క్రిస్మస్ పండగ సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. 120 సంవత్సరాలు గల చరిత్ర గలిగిన బాప్తి చర్చి అని ప్రతి విశ్వాసి ప్రార్థనతో ఈ మందిరాన్ని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు త్వరలో చర్చి పూర్తిస్థాయి పనులు అవ్వాలని ప్రతి ఒక్కరు దేవుని ప్రార్థించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో చర్చి ప్రెసిడెంట్ పంగులూరి విజయ్ కుమార్, సెక్రెటరీ తలారి నాని, ట్రెజరర్ ఆనంద్ బెంజిమెన్ , ఎడిఫైజ్ కమిటీ చైర్మన్ విల్సన్ బాలసుందర్రావు, మెంబర్స్ న్యాయవాది మల్లెల అశోక్, క్రాంతి, నూనే లింగయ్య , సువార్త కమిటీ చైర్మన్ జంగాల నవ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పేదల లోగిళ్లలో సంక్షేమ కాంతులు: రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : పేదల లోగిళ్లలో నవరత్నాల పథకాలు కుల, మత, వర్గ భేదాలు లేకుండా సంక్షేమ వెలుగులు నింపాయని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. గురువారం 59 వ డివిజన్ 243 వ వార్డు సచివాలయ పరిధి అజిత్ సింగ్ నగర్లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఎండి షాహినా సుల్తానాతో కలిసి ఆయన పాల్గొన్నారు. తొలుత బాబా సాహెబ్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంతకం చేసిన కరపత్రాలను అందజేశారు. ఎటువంటి అవినీతికి తావు లేకుండా తమకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధుల వద్ద పలువురు లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఒక్కో నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన రూ. 2 కోట్ల నిధులతో సెంట్రల్ ప్రజల తాగునీటి అవసరాలకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అంబేద్కర్, డీఈ రామకృష్ణ, ఏఎంఓహెచ్ రామకోటేశ్వరరావు, సిడిఓ జగదీశ్వరి, నాయకులు హఫీజుల్లా, దేవిరెడ్డి రమేష్ రెడ్డి, నందెపు సురేష్, నేరెళ్ల శివ, దినేష్ రెడ్డి, చింతా శ్రీను, పి.వేణు, సాంబశివరావు, కొండా లక్ష్మి, శాంతకుమారి, అమిత్, గల్లెపోగు రాజు, చింతా మోహన్, ఈశ్వర్, బాబా, మున్నీ, మేడా శ్రీను, కొండలరావు, తమ్మిశెట్టి రాజా, చిన్నారావు, మార్బుల్ నాగేశ్వరరావు, నందెపు కిరణ్, జయలక్ష్మి, సచివాలయ సిబ్బంది, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## మండల వీఆర్వోల సంఘ ఏకగ్రీవ ఎన్నిక

కారంపూడి..నవంబర్24...ప్రజాపాలన... ప్రతినిధి :స్థానిక మండల



కేంద్రంలో గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా పసుపులేటి సైదులు ఏకీగ్రహంగా ఎన్నుకున్నట్లు కారంపూడి మండలం గ్రామ రెవెన్యూ అధికారుల సహాయ ఎన్నికల అధికారి పలిశెట్టి వెంకటేశ్వర్లు (కొండ) ఎన్నికల అధికారి ఆరుముళ్ళ నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షులు భూపతి రాజు, రవీంద్రరాజు కమిటీ ఆదేశాల మేరకు ఎన్నిక జరిగినట్లు వారు తెలిపారు. ఇప్పటివరకు బాధ్యతలు చేపట్టిన పాత కమిటీ స్వచ్ఛందంగా తప్పుకోవడం తో నూతల మండల కమిటీ అధ్యక్షులుగా పసుపులేటి సైదులు, ఉపాధ్యక్షులుగా మూడవత్ హరి సింగ్ నాయక్, జనరల్ సెక్రటరీగా బత్తుల శివరామకృష్ణ, సహాయ సెక్రటరీగా మల్లెల కోటేశ్వరరావు, ట్రెజరీగా ఏరువ రోహిని లను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కమిటీని జిల్లా ఎన్నికల అధికారులు ఆమోదించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పసుపులేటి సైదులు మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యలపై పోరాడతాను అని, డివిజన్ జిల్లా అధ్యక్షుల సహకారంతో మండల కమిటీని ముందుకు నడిపిస్తాను అని తెలియజేశారు. ఈ సమావేశంలో మండలంలోని అన్ని గ్రామాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. నూతన కమిటీ అధ్యక్షుడికి, సభ్యులకు కారంపూడి మండల తాహసిల్దార్ జి శ్రీనివాస్ యాదవ్, ఆర్ ఐ కీర్తి సుధా స్రవంతి, సిబ్బంది, పలువురు మండల ప్రముఖులు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు కృష్ణ ప్రసాద్, కోటేశ్వరరావు, వెంకటేష్, రామారావు, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పోలి పాడ్యమి.. పోలి స్వర్గం



గోకవరం ప్రజా పాలన ప్రతినిధిగోకవరం తూర్పుగోదావరి జిల్లా గోకవరంలోఎన్ని ఆటంకాలు కల్పించినా నిర్మలమైన భక్తితో శ్రీమహావిష్ణువును ప్రార్థించి పోలి వైకుంఠానికి చేరుకున్న రోజు పోలిస్వర్గం. కార్తిక మాసం నెలరోజులు కార్తిక స్నానాలు చేసిన భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో గురువారం తెల్లవారుజామునే దీపం పెట్టి, హరిహరుల ఆరాధన, పంచాక్షరి మననంతో పునీతులయ్యారు. ఈ మాసం ముగింపును పురస్కరించుకొని మార్గశిర శుద్ధ పాడ్యమి గురువారం తెల్లవారుజామునే భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పోలిని స్వర్గానికి పంపించేందుకు పోటీ పడ్డారు. దీనిలో భాగంగా స్నానం చేసి ఆవునేతిలో ముంచిన వత్తులను అరటిదొప్పలలో పెట్టి వెలిగించి, ఆత్మ స్వరూపమైన ఆ దీపాలను గోకవరం మండల కేంద్రంలోని శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద కొలువై ఉన్న కోనేరులో వదిలేరు. మద్దాల తాతారావు అమ్ములు దంపతులు మాట్లాడుతూ పోలి అనే భక్తురాలు బొందితో స్వర్గానికి వెళ్లిందని, అప్పటి నుంచి మార్గశిర పాడ్యమి రోజు అరటి డొప్పలలో దీపాలు వెలిగించి పోలిని స్వర్గానికి పంపుతూ నీటిలో వదులుతాని, అలాగే తమకు పసుపు కుంకుమలు ఇవ్వాలని, తమకీ స్వర్గ ప్రాప్తి కలగాలని కోరుకుంటారన్నారు. పోలి పాడ్యమి దీపాల పూజా కార్యక్రమాల్లో మద్దాల రాంబాబు శ్రీదేవి, మద్దాల లక్ష్మణరావు అనంతలక్ష్మి దంపతులు, మద్దాల ధామస్ మనోహర్, మద్దాల వరుణ్ సత్య తారక్ తేజ , మద్దాల హేమ తేజ అమృత తదితరులు పాల్గొన్నారు.

## గండేపల్లి మండలం మాజీ ఎంపీపీ కందిరెల్ల బుచ్చియ్య, బొడ్డు సత్యనారాయణ కుటుంబాలను పరామర్శించిన జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా గండేపల్లి మండలం మురారి గ్రామానికి చెందిన మాజీ గండేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కందిరెల్ల బుచ్చయ్య ఇటీవలే మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి అనంతరం జెడ్. రాగంపేట గ్రామానికి చెందిన బొడ్డు సత్యనారాయణ ఇటీవల కిడ్నీ సమస్యతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించి బొడ్డు సత్యనారాయణ చిత్రపటానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ. ఈ కార్యక్రమంలో గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు, కందుల చిట్టిబాబు, మురారి గ్రామ టిడిపి అధ్యక్షులు సుంకవిల్లి రాజు, గోరిజాల వెంకన్న దొర, కె. నాయకంపల్లి మాజీ సర్పంచ్ కొండలరావు, ఉండవల్లి బుల్లి రాజు, ఉండవల్లి శ్రీను, జాస్తి చిన్నబాబు, క్లస్టర్ ఇంచార్జ్ బొల్లం రెడ్డి రామకృష్ణ, ఉండవల్లి ప్రసాద్, ఆత్కూరి




Sub-అసెంబ్లీ నియోజక వర్గం ఓనర్-Reg

అంబేడ్కర్ టీవీ ఛానల్‌లో ఒక నియోజక వర్గానికి ఓనర్ కావాలి అంటే 100 మందితో ఒక్కొక్కరు 20వేల రూపాయల చొప్పున షేర్స్ తీసుకొనేటట్లు చేయగలిగితే వారిని అసెంబ్లీ ఓనర్‌గా ప్రకటించబడును. వారి షేర్స్ 5 సంవత్సరములకు Double అవుతుందని హామీ ఇస్తూ ఒప్పంద పత్రం ఇస్తున్నాం. ఆ నియోజకవర్గ వార్తలపై హక్కులు Free గా ఇస్తున్నాము.

ఈదేశం బాగుండాలని కోరుకొనే అన్ని కులాలు వారు అర్హులే.

అంబేడ్కర్ ఆశయం నెరవేర్చటమే మా ధ్యేయం.

మీరు కూడా ఓనర్ కండి
అంబేడ్కర్ ఆశయాన్ని నెరవేరుద్దాం?..

డాక్టర్. కె. శివభాగ్యారావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్, PARS

# ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 25, నవంబరు 2022


## అమెరికా వైపుగా పెట్టుబడి ప్రవాహం

తమ సంపద పెరిగే అవకాశాలు బ్రహ్మాండంగా ఉన్నాయి అనుకున్నప్పుడు వాళ్ళు కొన్ని మూడో ప్రపంచ దేశాలలో ఎక్కువగా పెట్టుబడులు పెడతారు. అటువంటి అవకాశాలు వారికి కనిపించనప్పుడు వారి కేంద్రం అయిన అమెరికా లోకి వెనక్కి తరలిపోతారు. కొద్దిమంది ద్రవ్య పెట్టుబడిదారుల, స్పెక్యులేటర్ల దురాశ, వారి ప్రయోజనాలు అత్యధిక మెజారిటీగా ఉండే శ్రామిక ప్రజల జీవన పరిస్థితులను శాసించడం నయా ఉదారవాద పెట్టుబడిదారీ విధానపు ప్రత్యేకత. ఆ కొద్దిమంది స్పెక్యులేటర్లు గనుక ద్రవ్యోల్బణం తాకిడికి గాభరా పడి నిర్ణయాలు తీసుకుంటే అది మూడవ ప్రపంచపు అసంఖ్యాక శ్రామిక ప్రజలకు ఎన్నో కష్టాలను తెచ్చిపెడుతుంది. విదేశీ చెల్లింపుల ఖాతాలో లోటు సమస్య నుండి బైట పడడానికి ఆ మూడో ప్రపంచ దేశాల ప్రభుత్వాలు అనుసరించే పొదుపు చర్యల ఫలితంగా ఆ శ్రామిక ప్రజానీకమే బలిపశువులౌతారు. నయా ఉదారవాద విధానాలు ఊపుగా అమలు జరిగినప్పుడు వారికి ఏ ప్రయోజనాలూ కలగలేదు. ఇప్పుడు ఆ విధానాలు పతనమౌతున్నప్పుడు సైతం దానికి వారే బలిపశువులు అవుతున్నారు. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో రెండు ముఖ్యమైన ధోరణులు మనకు కనిపిస్తున్నాయి. రాబోయే మార్పులను ఇవి సూచిస్తున్నాయి. వాటిలో ఒకదాని గురించి చర్చ బాగానే జరిగింది. ప్రపంచం అంతటా పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కోడానికి వడ్డీల రేట్లను దాదాపు అన్ని దేశాల్లోనూ పెంచడం జరుగుతోంది. దీని వలన ఉత్పత్తి మందగిస్తుంది. దానితోబాటు ఉద్యోగాలు కూడా తగ్గిపోతాయి. ఆ విధంగా ఏమీ జరగబోదని పెట్టుబడిదారీ ఆర్థికవేత్తలు, పాలకులు చెప్తున్నా, వాస్తవానికి జరుగుతున్నది అదే. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం పేరుతో పెట్టుబడిదారీ వర్గం కార్మికుల ఆదాయాలను, ఉపాధి అవకాశాలను దెబ్బ తీస్తోంది. తమ సంపద విలువ పడిపోకుండా కాపాడుకుంటోంది. ఇక రెండో ధోరణి గురించి చర్చ తక్కువగా జరుగుతోంది. తక్కిన ప్రపంచం నుండి అమెరికా వైపు ద్రవ్య పెట్టుబడి ప్రవహిస్తోంది. దాని వలన తక్కిన దేశాల కరెన్సీలతో పోల్చితే అమెరికన్ డాలర్ బలపడుతోంది. దీనికి ఒక్క రష్యన్ రూబుల్ మాత్రమే మినహాయింపు. రష్యాపై ఆంక్షలను విధించిన తర్వాత కూడా రూబుల్ బలపడడమే ఇక్కడ విచిత్రం. బ్రిటిష్ పౌండు, యూరో లతో సహా ప్రధాన కరెన్సీలన్నీ డాలర్ తో పోల్చితే బలహీనపడుతున్నాయి. ముఖ్యంగా మూడో ప్రపంచ దేశాల కరెన్సీలు, అందునా మన రూపాయి బలహీనపడడం మనకి సంబంధించి ఆందోళన కలిగించే విషయం. ఈ 2022 లోనే మన దేశం నుండి 20,000 కోట్ల డాలర్లు తరలిపోయాయని అంచనా. మన మొత్తం విదేశీ మారక నిల్వలలో ఇది మూడో వంతు. రూపాయి విలువ పడిపోకుండా ఉండాలన్న లక్ష్యంతో మన రిజర్వు బ్యాంకు దాదాపు 10,000 కోట్ల డాలర్లను మార్కెట్ లోకి విడుదల చేసింది. అయినప్పటికీ మన రూపాయి దాదాపు పది శాతం విలువ కోల్పోయింది. తక్కిన దేశాల కన్నా అమెరికా తన వడ్డీ రేట్లను ఎక్కువగా పెంచింది గనుక పెట్టుబడి అమెరికా వైపు పరుగు తీస్తోందని, అందువలన తక్కిన కరెన్సీలతో పోల్చితే డాలర్ బలపడిందని కొందరు నమ్ముతున్నారు. అదే పూర్తి వాస్తవం అయితే అమెరికా తో దీటుగా తక్కిన దేశాలు కూడా వడ్డీ రేట్లను పెంచితే. ఆ దేశాలనుండి ద్రవ్య పెట్టుబడులు బైటకు పోవు అని అనుకోవలసి వుంటుంది. వడ్డీ రేట్ల పెంపు లోని హెచ్చుతగ్గులు ద్రవ్య పెట్టుబడి ప్రవాహం మీద ప్రభావం చూపుతాయన్నది కొంతవరకూ వాస్తవమే అయినా, అదే పూర్తి నిజం కాదు. పెట్టుబడిదారుల అంచనాలు వారిలో రేకెత్తే ఆశలు ఇక్కడ కీలక పాత్ర పోషిస్తాయి. తమ సంపద పెరిగే అవకాశాలు బ్రహ్మాండంగా ఉన్నాయి అనుకున్నప్పుడు వాళ్ళు కొన్ని మూడో ప్రపంచ దేశాలలో ఎక్కువగా పెట్టుబడులు పెడతారు. అటువంటి అవకాశాలు వారికి కనిపించనప్పుడు వారి కేంద్రం అయిన అమెరికా లోకి వెనక్కి తరలిపోతారు. ద్రవ్య పెట్టుబడి అంచనాలను ప్రభావితం చేసే ఒక కీలక అంశం అమెరికా లోని వడ్డీ రేట్లు. అమెరికాలో వడ్డీ రేట్లు తక్కువగా ఉన్నాయనుకోండి. అప్పుడు మార్కెట్‌లో ద్రవ్యం చాలా చవకగా, తక్కువ వడ్డీకే కావలసినంత అందుబాటులో ఉంటుంది. అప్పుడు దానిని ప్రపంచంలో ఎక్కడ లాభాలు వచ్చే అవకాశం ఉంటుందో అక్కడికల్లా తీసుకుపోతారు. అదే మాంద్యం ముంచుకొస్తున్నప్పుడు దానిని అదుపు చేయడానికి పరిష్కారంగా మార్కెట్ లో పెట్టుబడులు అందుబాటులో లేకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటారు. వడ్డీ రేట్లు పెంచడం అందుకోసమే. అప్పుడు పెట్టుబడులు వెనక్కి అమెరికా మళ్ళిపోతాయి. అమెరికాలో వడ్డీ రేటు సున్నా ఉన్నప్పుడు ఇండియాలో గనుక 3 శాతం వడ్డీ రేటు ఉందనుకోండి. అప్పుడు పెట్టుబడులు ఇండియాకు తరలివస్తాయి. అదే అమెరికాలో 6 శాతం వడ్డీ రేటు ఉండి ఇండియాలో 9 శాతం వడ్డీ రేటు ఉంటే (అప్పుడూ తేడా 3 శాతమే) మాత్రం అంత ఎక్కువగా ఇండియాలోకి పెట్టుబడులు ప్రవహించవు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ముంచుకొస్తోందీ అంటే అప్పుడు పెట్టుబడిదారులకు కాళ్ళు, చేతులు ఆడని స్థితి వస్తుంది. ”లాభం సంగతి ఆనక చూసుకుందాం, ముందు మప సంపదను భద్రంగా కాపాడుకుందాం” అన్న ధోరణి వారిలో బలంగా ముందుకొస్తుంది. అప్పుడు తమ కాపలాదారు అయిన అమెరికా కు పెట్టుబడులన్నింటినీ తరలిస్తారు. 2008లో ఆర్థిక సంక్షోభం తలెత్తినప్పుడు జరిగింది ఇదే. ఆ సమయానికి అమెరికాలో పలు ఆర్థిక లావాదేవీలు రిస్క్ ఎక్కువగా ఉండే స్టాక్ లతో ( హెడ్జ్ ఫండ్స్ వంటివి, తిరిగి వస్తాయో రావో తెలియని రుణాలతో కూడినవి) జరుగుతూ వున్నాయి. నిజానికి ఆర్థిక సంక్షోభం ముదరడానికి అటువంటి పెట్టుబడులే కారణం. ద్రవ్య పెట్టుబడులకు అమెరికాలో భద్రత కనిపించని ఆ పరిస్థితుల్లో కూడా అక్కడినుండి ఇతరదేశాలకు తరలిపోడానికి బదులు, సంక్షోభం బద్దలు కాగానే అమెరికా వైపుగానే పెట్టుబడులు ప్రవహించాయి. నిజానికి మన ఇండియాలో ఆ సమయంలో రిస్క్‌తో కూడిన పెట్టుబడులు పెద్దగా లేవు. అమెరికాలో సంక్షోభం బద్దలైనా, ఇక్కడ మనం దాని తాకిడిని తట్టుకోగలిగిన పరిస్థితి ఉంది. అయినప్పటికీ, ద్రవ్య పెట్టుబడులు ఇండియా వైపు రానేలేదు. ప్రస్తుతం అమెరికా వడ్డీ రేట్లను పెంచడం ప్రపంచ ఆర్థిక మాంద్యం ముంచుకొస్తోందన్న సంకేతాలను ఇస్తోంది. అందుచేత తక్కిన దేశాల నుండి అమెరికా వైపు ద్రవ్య పెట్టుబడులు ప్రవహించడం మళ్ళీ పెరుగుతుంది. అమెరికాలో వడ్డీ రేట్లు ఎక్కువగా ఉన్నందువలన అదనంగా లాభాలు వస్తాయన్న కోరిక ఒక్కటే ఇందుకు కారణం కాదు. ఒకవేళ ఇప్పుడు తక్కిన దేశాలు కూడా అమెరికాతో పోటీ పడి తమ తమ వడ్డీ రేట్లను పెంచినా, అమెరికావైపు ద్రవ్య పెట్టుబడులు ప్రవహించడం ఆగదు. దీని పర్యవసానాలు మూడో ప్రపంచ దేశాలమీద తీవ్రంగా పడతాయి. తమ తమ దేశాల్లో పెరిగిన వడ్డీ రేట్ల కారణంగా, అంతర్జాతీయంగా కూడా పెరిగిన వడ్డీ రేట్ల కారణంగా సరుకుల ఉత్పత్తికి కావలసిన పెట్టుబడుల లభ్యత తగ్గిపోతుంది. దాని ఫలితంగా ఉత్పత్తి తగ్గుతుంది. లేదా, ఉత్పత్తిలో కొనసాగవలసిన వృద్ధి లేకుండా పోతుంది. ఇది ఆర్థిక మాంద్యానికి దారి తీస్తుంది. ఇంకోవైపు తాము ఐఎంఎఫ్ కు, లేదా ప్రపంచ బ్యాంక్ కు రుణాల వాయిదాలను చెల్లించడానికి కావలసిన విదేశీ మారకద్రవ్యం మరింత ఖరీదైపోతుంది (డాలర్ విలువ పెరిగిపోతున్న కారణంగా). అప్పుడు విదేశీ చెల్లింపుల ఖాతాలో లోటు పెరుగుతుంది.

# ఏడాదిన్నర ముందే వేడెక్కుతున్న దేశం!




చూడగా చూడగా, తెలంగాణ రాష్ట్రాన్ని జేబులో వేసుకోవడం వాళ్లకు అత్యంత అవసరంగా కనిపిస్తోంది. మునుగోడులో ద్వితీయస్థానమే రేపటి ప్రథమస్థానమన్న సంతృప్తితో ఉత్సాహపడతారని, తీరికగా వ్యూహరచన చేస్తూ, అంతిమ లక్ష్యం రెండువేల ఇరవై మూడా, లేక ఇరవై ఎనిమిదా అన్నది నిర్ణయించుకుంటారని అనుకున్నాము. కానీ, విచికిత్సా లేదు, విరామమూ లేదు. వెంటనే రంగంలోకి దిగారు. సమస్త జాతీయసంస్థల పటాలాలు మోహరించాయి. కొనుగోలు కుంభకోణం దర్యాప్తు కొంత రెచ్చగొట్టి ఉండవచ్చును కానీ, ఇంతటి వేగానికి అది కారణం కాదనిపిస్తుంది. మొత్తానికి వాళ్లకు చాలా తొందరగా ఉన్నది. అందుకు రెండు కారణాలు ఉండవచ్చు. ఒకటి వేడిగా ఉన్నప్పుడే ఇనుమును వంచాలి. తెలంగాణలో రాజకీయ ఉష్ణోగ్రతలు బాగా తీవ్రంగా ఉన్నాయి. వారి అదృష్టవశాత్తూ, కాంగ్రెస్ ఇంకా గోరువెచ్చగానే మిగిలిపోయింది. ప్రభుత్వం మీద జనంలో వ్యతిరేకత బాగానే ఉన్నది. అనువైన సమయం కాబట్టి అధికులమనవచ్చునని అనుకోవడంలో బిజెపి తప్పులేదు. మరొక కారణం, 2024 ఎన్నికలు. ఆనాటికి, బిజెపికి లెక్క తక్కువపడవచ్చు. పాత స్థానాలలో నష్టం జరిగితే, కొత్తస్థానాలతో భర్తీ చేసుకోవచ్చు. బిజెపి బలానికి కొత్త చేర్పు ఇవ్వగల రాష్ట్రంగా తెలంగాణ కనిపిస్తున్నది. ఈ రెంటిలోనూ రెండో కారణవే ప్రధానమయినది కావచ్చు. నిజానికి, స్నేహం కుదిరితే, కెసిఆర్ తన లోక్ సభ సీట్లతో బిజెపికి మద్దతు ఇస్తారు, గత వైఖరులను బట్టి చూస్తే, అందుకు ఆయనకు సైద్ధాంతిక అభ్యంతరాలేమీ ఉండవు కూడా. కానీ, అరువు బలం మీద బిజెపికి ఇప్పుడు ఆసక్తి లేదు. తమకు ఇప్పట్లో ఆశ లేని చోట్ల జగన్ మోహన్ రెడ్డి వంటి లొంగుబాటు మిత్రుడు కావాలి కానీ, తెలంగాణలో అవసరం లేదు. బిజెపితో కెసిఆర్ దూరం జరగడం కాదు, బిజెపి కూడా కెసిఆర్ను దూరం పెడుతున్నది, అందువల్లనే కెసిఆర్ తప్పనిసరి యుద్ధం చేయవలసిన పరిస్థితిలో పడ్డారు. అతి ప్రమాదకరమైన యుద్ధంలోకి అనివార్యంగా ప్రవేశించారు. బలాఢ్యుడితో తలపడివలసి వచ్చే బక్కమనిషి మీద జనానికి సానుభూతి ఏర్పడుతుందని బిజెపి గమనించాలి. ఎంపిక చేసిన వేటలు వికటించగలవని గుర్తించాలి. ఇంతకీ 2024 బిజెపికి ఎందుకు ముఖ్యం? 'మేం అయిదేళ్లు పాలించిపోవడానికి రాలేదు, యాభై ఏళు పాలించడానికి వచ్చాం' అని అమిత్ షా అంటుంటారు. వాజపేయి ప్రధానిగా ఉన్నప్పటి ఎన్డిఎ -1 లాగా అధికారంలో ఉండడానికి మోదీ, షా లు ఇష్టపడరు. కనీసం 2014 నుంచి 2019 దాకా గడచిన ఎన్డిఎ 2 లాగా ఉండడం కూడా వారికి ఇష్టం లేదు. ప్రస్తుత హయాంలో లోక్ సభలో తిరుగులేని బలం ఉన్నదికానీ, అరకొర రాజ్యసభ ఇబ్బంది పెడుతూనే ఉన్నది. ఆ కొరవ కూడా ఉండకూడదు. కాంగ్రెస్కు ఆ యాభై మంది కూడా ఉండకూడదు. అప్పుడు మాత్రమే వారు అనుకున్న మరి కొన్ని లక్ష్యాలను నెరవేర్చుకోగలరు. 2025లో భారత రిపబ్లిక్ అమృతోత్సవాలు, అదే సంవత్సరం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతవార్షికోత్సవాలు. దేశానికి కొత్త రాజ్యాంగం కాకున్నా, రాజ్యాంగానికి కొత్త దిశ, వీలైతే దేశాన్ని హిందూరాష్ట్రగా ప్రకటించడం వంటి పరిణామాలు జరగవచ్చు. అందుకు తిరుగులేని బలం కావాలి. తమ ఉనికి దక్షిణాదిలో కనీసం రెండు రాష్ట్రాలలో బలంగా ఉంటే, అది తాము సంకల్పించిన మౌలిక మార్పులకు విశ్వసనీయత అందిస్తుంది. అందుకని, 2023లో తెలంగాణ ఎన్నికలు బిజెపికి చాలా కీలకం. సాధారణ ఎన్నికలు జరిగి మూడున్నర సంవత్సరాలు మాత్రమే అయింది. ఇంకా ఏడాదిన్నరకు పైగా సమయం ఉండగానే, వాతావరణం వేడెక్కడం మొదలయింది. రాహుల్ గాంధీ పాదయాత్ర ఆయన వ్యక్తిగత ప్రతిష్ఠను మరమ్మత్తు చేయడానికి, తద్వారా, కాంగ్రెస్ సంస్థపై ఆయన పట్టును పెంచి, అంతిమంగా పార్టీకి కొత్త బలం తేవడానికి ఉద్దేశించింది. జాతీయ మీడియా ఆయన ప్రయత్నాన్ని దారుణంగా అప్రధానం చేస్తున్నది. రాహుల్ యాత్ర, దేశంలోని ప్రజాస్వామిక వాదులందరూ ఆహ్వానించవలసిన అంశంగా చెబుతూ, సామాజిక శాస్త్రవేత్త, పాత్రికేయులు యోగేంద్రయాదవ్, పెనుప్రమాదాన్ని నివారించడానికి 2024 ఎన్నికలు తుది అవకాశమని, ఇప్పుడు కాకపోతే, మరెప్పుడూ ఆ అవకాశం రాదని అన్నారు. చివరి అవకాశమని ఆవేశతీవ్రత వల్ల ఆయన వక్కాణించి ఉండవచ్చును కానీ, అనేక ప్రయత్నాలు ఈ యాత్రలో భాగమైపోయి, నిజంగానే మెజారిటీవాద, ఆధిపత్య మతతత్వ శక్తులను బలహీనపరచడానికి అవకాశం దొరుకుతుందని యాదవ్ విశ్వసిస్తున్నారు. ఆయన ఆశిస్తున్నట్టుగానే, అన్నిరాష్ట్రాలలో పౌరసమాజం ప్రతినిధులు యాత్రలో భాగమై, సంఘీభావం చెబుతున్నారు. యాత్రలో భాగంగా, హైదరాబాద్ వచ్చినప్పుడు, ప్రజాపక్ష మేధావులు కొందరితో కలిసి రాహుల్ తో ప్రత్యేకంగా భేటీ అయ్యే అవకాశం నాకు దొరికింది. చూసిన వెంటనే ఆయనలో వెంటనే గమనించిన అంశం, అలసట లేదు, ఆత్రుత లేదు, తాను చేస్తున్న చిన్న ప్రయత్నం దీర్ఘకాలికంగా ఫలితం సాధిస్తుందన్న నమ్మకం ఉంది. జనంతో చేస్తున్న ఈ నడక ద్వారా ఆయన చాలా నేర్చుకుంటున్నారు. ముఖ్యంగా వివిధ శ్రేణుల ప్రజల ఆకాంక్షలు, మనోభావాలు, అభిప్రాయాలు తెలుసుకుంటున్నారు. ఎందుకు తెలంగాణలో కూడా యువకులు మతతత్వం వైపు ఆకర్షితులు అవుతున్నారు అని ఆయన ప్రశ్నించారు. ప్రజావ్యవహారాలలో ఇంతటి అలక్ష్యాన్ని, అహంకారాన్ని ప్రదర్శించే రాష్ట్రప్రభుత్వాన్ని చైతన్యవంతులైన తెలంగాణ ప్రజలు ఎట్లా సహిస్తున్నారు అని ఆయన ఆశ్చర్యపోయారు. మతతత్వ వ్యాప్తి సాంస్కృతిక, సామాజిక మాధ్యమాల ద్వారా అధికంగా జరుగుతున్నప్పుడు, ఆ రంగంలో కాంగ్రెస్ కూడా నిబద్ధ యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవాలి కదా అన్న సూచనతో ఆయన ఏకీభవించారు. రాహుల్ చేస్తున్న ప్రయత్నంలో 2024 గురించిన స్పృహ అంతర్లీనంగా ఉండవచ్చును కానీ, ఆ గడువుకు సంబంధించిన ఒత్తిడి ఉన్నట్టు లేదు. ఇంకా దాదాపు మూడునెలల పాటు సాగే యాత్రలోనూ, ఆ తరువాత ఏడాదికి పైగా ఉన్న వ్యవధిలోనూ చాలా జరగవచ్చు. ఆయన సమకూర్చుకున్న మిత్రులు, అనివార్యంగా చేరవలసివచ్చే పొత్తుదారులు ఎందరో సమీకృతమవుతారు. మీడియా వక్రీకరించిన తన ప్రతిబింబాన్ని ఆయన తన శ్రమ ద్వారా, నిబద్ధత ద్వారా సరిదిద్దుకుంటున్నారు. కుటిల విమర్శలు ఆయనకే మేలుచేస్తాయని తెలుసుకుని, సామాజిక మాధ్యమ వీరులు వెనక్కు తగ్గారు. ధైర్యం, ఆర్ద్రత, సంకల్పం నిండిన మాటలు అనేకం ఆయన మాట్లాడుతున్నారు. ఆర్ఎస్ఎస్ను నేరుగా ప్రస్తావిస్తూ విమర్శించడం, మోదీ ప్రభుత్వ కార్పొరేట్ మిత్రులను కూడా వేలెత్తి చూపించడం కాంగ్రెస్ నాయకుడిగా రాహుల్ చేస్తున్న సాహసమనే చెప్పాలి. అంతిమంగా ఆయన ఎట్లా పరిణమిస్తాడో తెలియదు కానీ, ఈ చారిత్రక సందర్భంలో మాత్రం, ప్రత్యామ్నాయవాదులకు ఒక ఆధారపడదగిన శక్తిగా రూపుదిద్దుకుంటున్నారు. ప్రజారంగానికి సంబంధించిన మరొక ఆసక్తికరమైన వ్యక్తిని కలిసిన అనుభవాన్ని కూడా ఇక్కడ ప్రస్తావించాలి. ఆయన దీపాంకర్ భట్టాచార్య. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జాతీయ ప్రధానకార్యదర్శి. బిహార్ ఎన్నికల్లో 12 శాసనసభా స్థానాలను గెలుచుకుని దేశవ్యాప్తంగా వామపక్ష అభిమానులను ఉత్సాహపరిచింది ఆయన పార్టీయే. 2024 అన్నది జీవన్మరణ సమస్య ఏమీ కాదంటారు భట్టాచార్య. 2024 తప్పనిసరిగా ఒక అవకాశమే. సందేహం లేదు. కానీ, మళ్లీ బిజెపి గెలిచినంత మాత్రాన దేశమంతా లొంగిపోయి ఉండదు కదా, ప్రయత్నాలు కొనసాగుతాయి అన్నారాయన. ఒకవేళ నరేంద్రమోదీ 2024లో ఓడిపోయినా, పర్యవసానాలు ఏమంత సాఫీగా ఉండవని కూడా ఆయన హెచ్చరించారు. తాను ఓడిపోయిన ఎన్నికను ట్రంప్ అంగీకరించలేదు, కాపిటల్ మీదనే దాడికి ప్రోత్సహించాడు. అమెరికాలోని సమస్త వ్యవస్థలూ ఏకమై అతనిని కట్టడి చేయవలసి వచ్చింది. ప్రజాస్వామిక వ్యవస్థలు బలహీనంగా ఉన్న భారత్లో అంతకు మించిన పరిణామాలు జరగవచ్చునని భట్టాచార్య అన్నారు. '1977 నాటి పరిస్థితితో 2024 ను పోలుస్తున్నారు కొందరు, నాటికీ నేటికీ తేడా ఉన్నది. ఎమర్జెన్సీని సడలించి ఇందిరాగాంధీ ఎన్నికలు నిర్వహించారు, మనం అప్రకటిత ఎమర్జెన్సీలోనే 2024 ఎన్నికలను ఎదుర్కొనవలసి ఉన్నద'ని ఆయన హెచ్చరించారు. కలవకపోతే మనుగడ లేదని విభిన్న శక్తులు ఆనాడు సమీకృతమయ్యాయని, ఇప్పుడు కూడా బిజెపియేతర శక్తులు ఆ అవశ్యకతను గుర్తిస్తేనే ఉమ్మడి ప్రయత్నాలు సాధ్యమని భట్టాచార్య చెప్పారు. కాంగ్రెస్ లేని ప్రతిపక్ష ఐక్యతను కెసిఆర్ ఆశించడం సరికాదని అన్నారు. బిజెపి ప్రభుత్వాన్ని రాజకీయంగా ఓడిస్తే సరిపోదని, వారు సమాజంలోకి జొప్పించిన వాతావరణంతో చాలా కాలం పోరాడాలని అన్నారాయన. ప్రజాస్వామ్యాన్ని అన్ని స్థాయిలలో, అన్ని రంగాలలో పటిష్టం చేయడమే మెరుగైన భవిష్యత్తుకు మార్గమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇంతకూ, 2024 భారత ప్రజలకు ఏమిటి? ఏ రాజకీయపక్షమూ సుదీర్ఘకాలం అధికారంలో ఉండగలగడం కానీ, మౌలికాంశాలను యథేచ్ఛగా సవరించగలగడం కానీ వాంఛనీయం కాదు. ప్రత్యామ్నాయం, ప్రతిపక్షం ప్రజల హక్కు. విపరీత జనామోదం భయానకమైనదని జర్మనీ అనుభవం చెబుతున్నది. తనను తాను వివేకవంతమైన మార్గంలోకి మళ్లించుకోవడానికి భారతీయ సమాజం ఎటువంటి ప్రయత్నాలు చేస్తుందో, వాటికి లభించే సానుకూలతలు, ప్రతికూలతలు ఏమిటో రానున్న ఏడాదిన్నర ఉద్రిక్తకాలంలో పరిశీలించవచ్చు.

# జ్వలిత దీపం..!

బ్రేకప్.. అన్న ఒక్క మాటతో
సరస సంభాషణలు ఎప్పుడో తెగిపడ్డాయి
ఆశించినంత రమణీయంగా లేదు
అలాగని అనుకోనంత వికర్షణ లేదు
తావిని వీడిన పువ్వులా నిస్సారంగానూ
గాక
మలయ మారుతంలా హాయిగానూ లేదు..
నిన్ను వదులుకున్నాక జీవితం నిండా
అరమరికలు లేని అసహజాలే వూపిరంతా
పోనీ నువ్వున్నప్పుడైనా ప్రశాంతంగా
వున్నానా?
ప్రతి జ్ఞాపకం ప్రశ్నార్థకంగా
మిగిలిపోయింది..
ఆకాశంలో చంద్రుడు నిండుగా పూచినా
గుండె మీద దొర్లుతున్న అనుభవాల్ని
తుడవలేక
వెన్నెల కాయని రాత్రులు ఎన్ని
అనుభవించానో..?
నీకూ నాకు మధ్య కనిపించని ఆ గోడ
ఒక్కటే కదా
మన మధ్య యిన్ని అనర్థాల మూల
కారణం..
ప్రేమది ఒక దివ్య భాష
దానిదంతా ఓ మార్మిక కరచాలనం..
నువ్వయినా సుఖంగా వుండాలని
కోరుకున్నాను
పువ్వు లేని తావి గాలికి కూడ చులకనే
జీవితాన్ని ఏ తీరాలకు యీడ్చుకు వెళు
తుందో
ఆ ఒడ్డున ఒక సూర్యుడు ఉదయిస్తాడో
ఉదయించిన సూర్యుడిలాగే ఒక ఆశ
పూస్తుందో
వైవాహిక జీవనం అంతుచిక్కని వైకుంఠ
పాళీ కదా..!
ఎప్పుడు వెలుగుని చీకటి మింగేస్తుందో
మబ్బులు వీడిపోయి ఏ క్షణం నింగి
తేటపడుతుందో
నాకు నేను వేసుకున్న అనేకానేక ప్రశ్నల
మధ్య
సమాధానాల మైలు రాళ్ళు
వుంటాయా..?
నీవు,నేనూ రాజీపడలేని అడుగు
దూరంలో
వొంటరొంటరిగానే నడక



సాగించాలా..?
ఎంతదూరం యీ నిశిరాత్రి ఎడారి
ప్రయాణం..?
శాంతికీ, కాంతికీ ఎడబాటై విచిత్ర
భ్రాంతిలో
జీవితానికి నిర్వచనం సర్దుబాటు అనే స్ప
ృహ మరచి
బతుకు అంచుమీద ఏకాంతాన్ని
నాటుకోవటమేనా చివరి వరకు...?
పెళ్ళంటే రెండు హృదయాల
అఖండ జ్వలిత దీపం కదా..??

**– డాక్టర్ పెరుగు రామకృష్ణ**

## దళిత మహిళపై మానసికంగా, శారీకంగా, బాధకు గురిచేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు: రాష్ట్ర ఏసీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 24 (ప్రజా పాలన ప్రతినిధి): సభ్య సమాజం తలదించుకునేలా అతిహేయంగా ఒక దళిత మహిళపై మానసికంగ, శారీరికంగా బాధకు గురి చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టరీ ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఉదయం నరసరావుపేట ప్రకాష్ నగర్ లోని అట్లూరి విజయ్ కుమార్ గృహంలో బాధితురాలు కనుమూరి శ్రీలతను పరామర్శించారు. బాధితురాలతో ముచ్చటించి ధైర్యం నింపారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ అతి చిన్న వయసులో బాధితురాలు సాంబయ్య చౌదరి ఇంటికి పనికి తీసుకురావడం జరిగింది. కొంతకాలం బాగా చూసుకున్న పిదప బాలిక పెద్దమనిషి అయినప్పటి నుంచి శారీరకంగా, మానసికంగా ఇబ్బంది పెట్టారు. అంతేకాకుండా మరో ముగ్గురితో బయటకు పంపించి వ్యభిచారం కూడా చేయించేవారు. అనుకోని పరిస్థితుల్లో బయటపడిన బాలిక పట్టాపురం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. ఎఫ్ఐఆర్ చేసినప్పటికీ ఇప్పటివరకు నిందితులను అరెస్టు చేయలేదని అంతేకాకుండా మరో ముగ్గురు పేర్లు కూడా ఎఫ్ ఐ ఆర్ జాబితాలో నమోదు చేయకపోవడం జరిగిందన్నారు. సదరు ముగ్గురు పేర్లను కూడా ఎఫ్ఐఆర్ లో నమోదు చేయాల్సిందిగా డిమాండ్ చేయడం జరిగిందని తెలిపారు. ఎస్సీ కమిషన్ పరిధి మేరకు చట్టపరిధిలో దళిత మహిళలకు అందవలసిన అన్ని రకాల సహాయాన్ని అందించడం జరుగుతుందన్నారు. దళిత మహిళలపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శ్రీలత కోరిక మేరకు హాస్టల్లో కానీ లేదా తన ఇష్ట ప్రకారం వసతి కల్పించవల సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది అన్నారు. జిల్లా కలెక్టర్ మరియు సూపరింటెండెంట్ పోలీసులతో చర్చించి బాధితురాలికి ఉద్యోగ అవకాశం కల్పించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా అవసరమైన రక్షణ కల్పించవలసిందిగా డీఎస్పీ ని కోరినట్లు తెలిపారు. తల్లిదండ్రుల ను కోల్పోయి అనాదిగా మిగిలిన మహిళను అతి హేయంగా బాధించడం జరిగిందని, బాధను దిగమింగుకొని ఆత్మహత్య సైతం చేసుకోవాలని నిశ్చయించుకుని కేవలం అంధుడైన అన్న కోసం జీవనం సాగించాలని ఆత్మహత్య సైతం ఆపుకోవడం జరిగిందన్నారు. బాధితురాలికి అవసరమైన మూడు నెలలు సరిపోయే విధంగా నిత్యవసర వస్తువులు అందజేయాలని సూచించడం జరిగింది అన్నారు. అంతేకాక అంధుడైన అన్నకు సైతం సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్లో వసతి కల్పించాలని ఆదేశించడం జరిగింది అన్నారు. నిందితులపై ఈ నెల 8వ తారీఖున కేసు పెట్టడం జరిగిందని 347, 376, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు మరియు ఫోక్సో కింద కేసులు పెట్టడం జరిగిందన్నారు. వీలైనంత త్వరగా ప్రభుత్వం నుంచి రావాల్సిన ఎక్స్గ్రేషియాను అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాధితురాలు నుంచి స్టేట్మెంట్ రికార్డు చేసి నిందితులు అందరిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి శేషి రెడ్డి, సాంఘిక సంక్షేమ ఒకసారి తలుపులు ఓబుల నాయుడు, మండల రెవెన్యూ అధికారి రమణ నాయక్, డీఎస్పీ విజయ భాస్కరరావు వన్ టౌన్ సీఐ అశోక్ కుమార్ పలు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం: ప్రభుత్వవిప్ సా మినేని ఉదయభాను



జగ్గయ్యపేట నవంబర్ 24 ప్రజాపాలన ప్రతినిధి:పట్ట ణపరిధిలో 3 సచివాలయం 4 వార్డు నందు గడప గ డపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు సా మినేని ఉదయభాను నిర్వహించి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వి వరిస్తూ వారికి ఇతర సమస్యలు ఏమైనా ఉంటే అ డిగి తెలుసుకుని అధికారుల సమక్షంలో వారి సమ స్యలను పరిష్క రించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందాలనే ఒక గొప్ప ఆలోచనతో సచివాలయ వ్యవస్థ ద్వారా నేరుగా లబ్ధి దారులకే అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని తెలిపారుఇచ్చిన హామీల్లో 98 శా తం హామీలను నెరవేర్చిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని అన్నారు,మనబడి నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తున్నారని తెలిపారు, అనేకమంది విద్యార్థులకు అమ్మబడి ద్వా రా వారి తల్లిదండ్రులకు ఆర్థికంగా అండగా ఉండడ మే కాకుండా విద్యార్థులకు అవసరమయ్యే స్కూల్ యూనిఫామ్, షూస్, స్కూల్ బ్యాగ్స్ ఇలా అనేక రకా ల సదుపాయాలను వారికి కల్పిస్తూ విద్యార్థులకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర,వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్,హాఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్,రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, ,త దితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికా రు లు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

## త్వరలోనే జిం3 ఇల్లు 864 మంది లబ్ధిదారులకి 18 బ్లాకులలో పనులు పూర్తిచేసి అందిస్తాం: పేర్ని నాని



మచిలీపట్నం టౌన్: నవంబర్ 24 : ప్రజాపాలన :గురువారం స్థానిక 32 డివిజన్ పరిధిలోని గో సంఘం దగ్గర ఉన్న జిం3 గృహాల మధ్య ఉన్న కాంపౌండ్ నందు సుమారు 1 కోటి 47 లక్షల రూపాయల వ్యయంతో నూతనముగా నిర్మించబోవుచున్న సి సి రోడ్డు లకు మాజీ మంత్రివర్యులు %డ% మచిలీపట్నం శాసన సభ్యులు . పేర్ని వెంకట్రామయ్య ( నాని ) శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పేర్ని వెంకట్రామయ్య మాట్లాడుతూ గో సంఘం పరిధిలోని జిం3 గృహాల సముదాయంలో లోపల సిమెంట్ రోడ్ లు మరియు డ్రైనేజ్, మంచినీటి సౌకర్యం, మరియు ఓవర్ హెడ్ టాంక్ ల నిర్మాణము కొరకు సుమారు 10 కోట్ల 56 లక్షల రూపాయలు కేటాయించడం జరిగినదని దీనిలో భాగముగా ఈ రోజు సుమారు 1.47 లక్షల రూపాయలతో నూతన సిమెంట్ రోడ్ లకు శంకుస్థాపన చేయడం జరిగినదని తెలియజేశారు. ఇంకను మిగిలిన సదుపాయాలు వీలు అయినంత త్వరలో పూర్తి చేసి రానున్న రోజుల్లో లబ్ధిదారులకు వారి గృహాలను అందించడం జరుగుతుంది అని తెలియజేశారు . త్వరలోనే జిం3 ఇల్లు 864 మంది లబ్ధిదారులకి 18 బ్లాకులలో పనులు పూర్తిచేసి అందిస్తాం అని అలాగే ఈ అపార్ట్మెంట్స్ రాష్ట్రం లో ముందు అందించే దాంట్లో మచిలీపట్నం మొదటి మూడు స్థానాల్లో ఉన్నదుకు చాలా సంతోషం గా ఉంది అని నాని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ . మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ . తంటిపూడి కవితా థామస్, డిప్యూటీ మేయర్ . లంకా సూరిబాబు, టిడ్కో యస్ ఈ చిన్నోడు, మాజీ అర్బన్ బ్యాంక్ చైర్మన్ . బొర్రా విఠల్, నగర వైఎస్సార్సీపీ అధ్యక్షులు షేక్. సిలార్ దాదా, బూరగడ్డ రమేష్ నాయుడు, 32 వ డివిజన్ కార్పొరేటర్ . చింతా వెంకటేశ్వర రావు, ఇంఛార్జి చింతా మౌనిక, ఇతర డివిజన్ ల కార్పొరేటర్ లు, ఇంఛార్జి లు, కో – ఆప్షన్ సభ్యులు, నాయకులు, మునిసిపల్ కమిషనర్ . చంద్రయ్య, మున్సిపల్ ఇంజనీర్ . శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మిత్ర ఫౌండేషన్ ద్వారా హెచ్పి గ్యాస్ వారికీ ఎంపీపీ వినతి పత్రం



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలో ఉన్న అభివృద్ధి కార్య క్రమాలపై హెచ్.పీ గ్యాన్ నిధులు కేటాయించాలని ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు హెచ్పీ గ్యాస్ కంపెనీ మేనేజర్ వారికి పలు అభివృద్ధి కార్యక్రమాలపై నిధులు కేటాయించి సహకరించాలని వినతిపత్రం అందజేశారు. మిత్ర ఫౌండేషన్ ద్వారా గోకవరం మండలంలో ప్రతి గ్రామానికి బోర్వెల్స్ ,డ్రైనేజీ సిస్టం, మంచినీటి సదుపాయంతో పాటు .. మహిళా యువతకు టైలరింగ్ సెంటర్స్. యువకుల కోసం కంప్యూటర్ శిక్షణతో పాటు ఉన్నత ఉ ద్యోగాల పై అవగాహన కల్పించాలని లిఖితపూర్వక వినతిపత్రం అందజేశారు. దీనిపై కంపెనీ అధికారులకు తెలియజేసి త్వరలోనే మండల అభివృద్ధి కోసం సహకరించడం కోసం కృషి చేస్తామని తెలియజేశారు.

## అమలాపురం మాలల ఆత్మీయ సమ్మేళన మహాసభను విజయవంతం చేయండి: అయినవిల్లి మండలం సమైక్య ఎంపీటీసీ అధ్యక్షుడు కిరణ్ బాబు



అయినవిల్లి నవంబర్24 ప్రజాపాలన ప్రతినిధి.:అమలాపురం మాలల ఆత్మీయ సమ్మేళన మహాసభను విజయవంతం చేయండి అంటూ అయినవిల్లి మండలం సమైక్య ఎంపీటీసీ అధ్యక్షుడు కిరణ్ బాబు ఆధ్వర్యంలో కరపత్రాలను గురువారం పంపిణీ చేశారు.అదేవిధంగా పి. గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం ఎస్ మూలపోలం గ్రామం వద్ద మాలల వ్యవసాయ కూలీలు ఈనెల నవంబర్ 26 శనివారం జరుగుతున్న మాలల ఆత్మీయ సమ్మేళన మహా సభ కర్ర పత్రాలను గురువారం ఉ దయం ఆవిష్కరించారు.మాలల ఆత్మీయ మహా సమ్మేళన మహాసభను ఈనెల 26వ తేదీ శనివారం అమలాపురం పట్టణాన్ని కి సమీపంలో ఉన్న కామన గురువు పంచాయతీ పరిధిలో సభా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తున్నారు ఈ కార్యక్రమానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి, మరియు ఇతర జిల్లాలు, ఉభయ తెలుగు రెండు రాష్ట్రాల నుంచి సుమారు లక్ష మంది మాలలు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని సమ్మేళన నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. హాజరయ్యే ప్రముఖులక రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులుగా పనిచేస్తున్న వివిధ శాఖలలో ఉన్న అధికారులకు, సంఘ నాయకులకు 26 శనివారంమాలల ఆత్మీయ సమ్మేళనం మహాసభకు స్వాగతం పలుకుతూ అమలాపురంపట్టణ, మరియు సభా ప్రాంగణం వద్ద భారీగా ఫ్లెక్సీలతో ఆహ్వానం పలుకు తున్నారు. ఈ సందర్భంగా అయినవిల్లి మండలం ఎస్ మూలపోలం గ్రామం వద్ద మాలల వ్యవసాయ కూలీలు ఈనెల 26న జరుగుతున్న మాలల ఆత్మీయ సమ్మేళన కర్ర పత్రాలను ఈరోజు గురువారం ఉదయం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అయినవిల్లి మండల ఎంపీటీసీ సభ్యులు మరియు సర్పంచులు ఉప సర్పంచులు, మరియుమూలపోలం వ్యవసాయ కూలీ సంఘం సభ్యులు చీకురుమిల్లి పాపరావు, చీకురుమిల్లి లోవరాజు,జాలేం వీరబాబు,పాము వెంకటేష్, నాల్ల కోశోర్, పినిపే వంశీ, పినిపే సుదీర్, మగాపు ధర్మరాజు లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ టెక్ ఎన్విరో సొల్యూషన్ పరిశ్రమలపై చర్యలు: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట నవంబర్ 24 ప్రజా పాలన ప్రతినిధి:పట్ట ణ శివారు షేర్ మహమ్మద్ పేట గ్రామ పరిధిలో గ్రీన్ టెక్ సొల్యూషన్ పరిశ్రమ వ్యర్థాల వల్ల ఆ ప్రాంత ప్రజ లు మరి ముఖ్యంగా ఆ పరిసర ప్రాంతంలో చదువు తున్న పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అస్వస్థకుగు రయ్యారు దీనిపై ప్రభుత్వ విప్ సామినేని ఉదయ భాను స్పందిస్తూ ఒక ప్రకటనలో మాట్లాడుతూ గ్రీన్ టెక్ ఎన్విరో సొల్యూషన్ పరిశ్రమ నుండి కాలుష్య ప రమైన ప్రమాదకర వాయువులు మరియు రసాయన క వ్యర్థాల కారణంగా ది 22.11.2022 సంబంధిత ప రిశ్రమ నుండి విడుదలైన విషవాయువుల కారణంగా సమీప పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తీవ్రమైన వాంతులతో అస్వస్థకు గురయ్యారనే విషయం నా దృష్టికి వచ్చిన వెంటనే సంబంధిత అధికారులతో మా ట్లాడటం జరిగిందని అదేవిధంగా స్థానిక ఎండిఓని మ రియు వైద్యాధికారులను అక్కడికి పంపించడం జరి గిందని తెలిపారు,గత మూడు నెలల క్రితం మున్సిప ల్ కార్యాలయంలో పొల్యూషన్ బోర్డు వారితో కూడా ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఆ సమావేశంలో గ్రామస్తులకు అత్యంత ఇబ్బంది క లిగించే గ్రీన్ టెక్ ఎన్విరో సొల్యూషన్ పరిశ్రమ నుండి కాలుష్య కారకమైన ప్రమాదకర వాయువులు మరి యు రసాయనిక వ్యర్థాలు విపరీతంగా విడుదల చే స్తున్న కారణంగా ఆ పరిశ్రమ పైచర్యలుతీసుకోవాలని పొల్యూషన్ బోర్డు వరకు కూడా తెలపడం జరిగిందని తెలిపారు,మరి ముఖ్యంగా షేర్ మొహమ్మద్ పేట శి వారులో పారిశ్రామిక ప్రాంతంలో చుట్టుపక్కల ప్రాం తాలలో వ్యవసాయంపై పారిశ్రామిక కాలుష్యం ప్ర భావం రోజురోజుకు పెరుగుతుందని ,కావున పరిశ్రమ నిబంధనలు దాటి ఉంటే చర్యలు తీసుకొని పరిశ్రమం లో వ్యర్థాలను కచ్చితంగా శుద్ధి చేసి తిరిగి వాడేలా మరియు విషతుల్యమైన వాయువులను అరికట్టే వి ధంగా పర్యావరణ సంబంధ సమస్యలు ఆ ప్రాంతం లో ఏమున్నాయో శాస్త్రీయ అధ్యయనం చేసి పకడ్బం దీగా నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది అని తెలిపారు,అదేవిధంగాఈ విషయాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు దృష్టికి కూడ తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు.

## వైసీపీలోకి భారీగా చేరికలు కండువగప్పి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ సామినేని



ఉదయభాను జగ్గయ్యపేట నవంబర్ 24 ప్రజా పాలన ప్రతినిధి: ప ట్టణంలో 31 వ వార్డు కు చెందిన సత్తు వెంకటేశ్వర రావు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనకు ఆకర్షితులై గురువారంఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవి ప్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉ దయభాను సమక్షంలో టిడిపిని వీడి అధికార వైఎ స్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగిందిఅనంతరం భాను వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారుఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రామయ్య, నాయకులు నంబూరి రవి,దర్శి వెంకటేశ్వరరావు, మ న్నే అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## శివారు కాలనీల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నాం: నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 24. ( ప్రజా పాలన ప్రతినిధి): నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి గురువారం ఉదయం నరసరావుపేట పట్టణంలోని 60 అడుగుల రోడ్,బ్యాంక్ కాలనీ, గాంధీ నగర్,విద్యా నగర్,లింగంగుంట్ల 1వ వార్డు ప్రాంతాల్లో పర్యటించారు. కల్వర్టు, రోడ్లు, డ్రెయిన్లు నిర్మాణ పనులను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. శివారు ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నాం అన్నారు. శివారు ప్రాంతాల్లో కావాల్సిన తాగు నీరు, రోడ్లు, డ్రెయిన్లు పూర్తి చేస్తున్నామని... మరి కొన్ని ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టే సమయానికి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. లింగంగుంట్ల పంచాయతీ పరిధిలో పెండింగ్ లో ఉన్న పనులు అన్ని పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## పిన్నెల్లి సుందర్ రామిరెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గోపి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా మాచర్ల నవంబర్ 24 (ప్రజాపాలన ప్రతినిధి)పిన్నెల్లి సుందర రామిరెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి .మాచర్ల పట్టణ నడిబొడ్డున ఏర్పాటు చేసిన పిన్నెల్లి సుందర రామిరెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమంలో గౌరవ శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. పల్నాడు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి, పిన్నెల్లి వెంకట రామి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టిటిడి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి , మాజీ మంత్రి శ్రీ అనిల్ కుమార్ యాదవ్ ,పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరి శంకర్రావు ,లెళ్ళ అప్పిరెడ్డి ,గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ యేసురత్నం పాల్గొన్నారు.ముందుగా చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విగ్రహావిష్కరణ చేసి... అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు.



# పారిశుద్ధ్య వ్యవస్థను తీర్చిదిద్దాం: జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర



అమలాపురం నవంబర్24 ప్రజాపాలన ప్రతినిధి.: గ్రామాలలో ప్రజలు పర్యావరణ హితంగా నాణ్యమైన జీవన ప్రమాణాలతో జీవించే విధంగా పారిశుద్ధ్య వ్యవస్థను తీర్చిదిద్దాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ కోన శశిధర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ జిల్లాల కలెక్టర్లతో జగనన్న స్వచ్ఛ సంకల్పం స్వచ్ఛ భారత్ మిషన్ చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల నిర్మాణం సాలిడ్ లిక్విడ్ ప్లాస్టిక్ వ్యర్ధాల నిర్వహణ స్వామిత్వ సర్వే తదితర కార్యక్రమాలపై వివిధ జిల్లాల కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లు తో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులు ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ సూచనలకు అనుగుణంగా గ్రామాల్లో పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపరుస్తూ ర్యాంకింగును సాధించేందుకు పాటుపడాల్సిన అవసరం ఉందని సూచించారు ఆలిండియా స్థాయిలో ర్యాంకులు సాధించేలా గ్రామాలలో పారిశుద్ధ్య వ్యవస్థలను ప్రత్యేక శ్రద్ధతో బలోపేతం చేస్తూ ప్రత్యేక ఫోకస్ పెట్టాలన్నారు. 15 ఆర్థిక సంఘం మరియు పంచాయతీల సాధారణ నిధులు తో క్లాత్ మిత్ర చేతబత్యాల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని అదేవిధంగా చెల్లించాలని డిపిఓని ఆదేశించారు. అలాగే గ్రామ పంచాయతీల్లో ప్రాధాన్యత కార్యక్రమాలకు నిధులను రక్షించి ఆశించిన స్థాయిలో పురోగతిని చూపాలని ఆదేశించారు. విద్యుత్ ఛార్జీలను పెండింగ్ లేకుండా ప్రత్యక్షంగా చెల్లించాలని సూచించారు ఎప్పటికప్పుడు బిల్లు లు ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు శాతాలవారీగా చెల్లింపులను ఆయన సమీక్షించారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని తడి పొడి ప్లాస్టిక్ వ్యర్ధాల నిర్వహణ పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్వచ్ఛభారత్ మిషన్లో నిర్మించిన వ్యక్తిగత మరుగుదొడ్లకు రెండు నూతులు తప్పనిసరిగా తవ్వాలని సూచించారు. పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణపై క్షేత్రస్థాయి సిబ్బందికి అవసరమైన శిక్షణలు ఇస్తు దిశ నిర్దేశం చేయాలని ఆయన డిపిఓ కు సూచించారు. ప్లాస్టిక్ వ్యర్ధాలు సేకరణ రీసైకిలింగ్ రీసైకిలింగ్ కానీ వ్యర్థాలు నిర్వ హణపై ప్రత్యేక చొరవ చూపాల న్నారు జిల్లాపంచాయతీ అధికారులు రెవెన్యూ సిబ్బంది ఎస్ డబ్ల్యూ పిసి నిర్మాణాల కొరకు స్థలాలను సమస్యలు న్నప్పటికీ అధిగమించి త్వరితగతిన సేకరించి షెడ్ల నిర్మాణాలకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ ప్రక్రియలో ఉత్పన్నమైన సాంకేతిక సమస్యలు త్వరలో పరిష్కరించడం జరుగుతుందని ఆయన సూచించారు. స్వామిత్వ భూ హక్కు పథకంలో రెవెన్యూ పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో చేపట్టిన రీ సర్వే పూర్తయిన గ్రామాలలో భూ రికార్డులను స్వచీకరణ ప్రక్షాళన చేస్తూ హక్కుపత్రాలు. తయారీకి చర్యలు గైకొనాలన్నారు. భౌతికంగా, రికార్డుల పరంగా సర్వేలో గ్యాప్లు ఉండి సమస్యలు ఉత్పనమైనట్లయితే వాటిని తమ పరిధిలో పరిష్కరించాలని తమ పరిధిలో పరిష్కారం కాని సమస్యలను రాష్ట్రస్థాయి కి పంపాలని ఆయన పంచాయత్ అధికారులు సూచించారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లు సాంకేతిపరమైన అంశాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. గ్రామీణ నీటి సరఫరా ఇంజనీర్లు ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇవ్వాలనే కేంద్ర జలజీవన్ మిషన్ ఆదేశాలు అనుగుణంగా అంచనాల రూపొందించి సాంకేతిక ,పరిపాలన, మంజూరు అనుమతులు పొందుతూ పనులు వేగవంతం చేయాలన్నారు. స్వామిత్వ ఊహకు సర్వే పూర్తయిన గ్రామాల్లో కేంద్ర బృందం పర్యవేక్షణ మరియు పరిశీలనకు రానున్నదని ఈ లోపుగా సర్వే పూర్త యిన గ్రామాల్లో అన్ని రికార్డులను ప్రక్షాళన చేసి స్వచ్చీకరిస్తూ పరిశీలనకు సిద్ధపరచాలన్నారు. ఈ కార్యక్ర మంలో డ్వామా పీడీ ఎస్ మధుసూ దన్ పంచాయతీరాజ్ ఎస్. ఇ టీ చంటిబాబు. ఆర్డబ్ల్యూ ఎస్ ఎస్. ఇ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి బి కృష్ణకుమారి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల బాదుడుతో ప్రతి ఇంటి నుండి లక్ష దోచుకుంటున్న జగన్ రెడ్డి

## పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు



పల్నాడు జిల్లా. వినుకొండ .నవంబర్ 24 (ప్రజా పాలన ప్రతినిధి):వివిధ రకాల పన్నులు విధించి రాష్ట్రంలోని ప్రతి ఇంటి నుండి లక్ష రూపాయలు జగన్ రెడ్డి ప్రభుత్వం దోచుకుంటుందని, ఇటువంటి ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలు తరిమికొట్టాలని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ.ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని రెడ్డి నగర్ 31వ వార్డులో బుధవారం పట్టణ పార్టీ అధ్వర్యంలో బాదుడే-బాదుడు కార్యక్రమం నిర్వహించగా ఆంజనేయులు హాజరై ఇంటింటికి తిరిగి వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. అనంతరం వార్డు ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి దోచుకోవటం దాచుకోవటమే తప్ప రాష్ట్రంలో అభివృద్ధి ఊసే లేదని దుయ్యబట్టారు. నిత్యవసరాల ధరలు పెరిగి పేదవాడి జీవనం కష్టతరం మారితే ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఆర్టీసీ, విద్యుత్తు చార్జీలతో పాటు చెత్త పన్ను, ఇంటి పన్ను తదితర పన్నుల పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నాడని విమర్శించారు. కరెంటు బిల్లులు అధికమంటూ అమ్మ ఒడి లాంటి పథకాలు అర్హులకు తొలగించడం, పెన్షన్లలో కోతలు విధిస్తూ రాష్ట్రంలో తుగ్లక్ పాలన సాగిస్తున్నాడని అన్నారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వ్యక్తిగత స్వార్థం కోసం పట్టణ ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నాడని అన్నారు. వినుకొండ కొండ చుట్టూ చౌకగా భూములు సొంతం చేసుకొని వాటి విలువలు పెంచుకునేందుకు ఘాట్ రోడ్డు, గిరి ప్రదర్శన రోడ్డు అంటూ మున్సిపాలిటీ నిధులను తరలించుకుంటూ వార్డుల్లో సమస్యలను గాలికి వదిలేసారన్నారు. అధికారం అడ్డం పెట్టుకొని వినుకొండలో పొలిటికల్ రియల్ ఎస్టేట్ చేస్తూ అక్రమంగా వందల కోట్లు సొంతం చేసుకున్నాడని అన్నారు. పట్టణంలోని 5,000 మంది పేద ప్రజలకు తీరని అన్యాయం చేశాడని, ప్రభుత్వ భూమిని ప్రభుత్వానికే అమ్మి కోట్లు కాజేసి హైవే పక్కన 100 ఎకరాలు ప్రజాధనంతో కొనుగోలు చేసి మోసం చేశాడని వివరించారు. పట్టణానికి ఏడు కిలోమీటర్ల దూరంలో అడవి జంతువులు సంచరించే చోట పేదలకు సెంటు భూమి ఇచ్చి ఆ సెంటుకు ప్రభుత్వం 6 లక్షలు ఇచ్చినట్టుగా లబ్ధిదారుని ఖాతాలో చేర్చి అతను కాచేసిన భూమికి కోట్లల్లో విలువను పెంచుకున్నాడని దుయ్యబట్టారు. ప్రతి పనికి “బి” టాక్స్ వసూలు చేస్తూ జలగల ఎమ్మెల్యే ప్రజల రక్తం పిలుస్తున్నాడని విమర్శించారు. టిడిపి హయాంలో తీసుకొచ్చిన 159 కోట్ల పట్టణ శాశ్వత త్రాగునీటి పథకాన్ని పక్కన పెట్టి తాత్కాలికంగా చెరువు అభివృద్ధి పేరుతో మునిసిపల్ నిధులను దోచుకొని మరోసారి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. వినుకొండలో ఇప్పటివరకు ఏ ఎమ్మెల్యే చేయని అనధికారిక చర్యలకు పాల్పడుతూ దోపిడి చేస్తున్నారని అన్నారు. అధికారం అడ్డం పెట్టుకొని విలువైన ప్రభుత్వ భూములను కబ్జా చేయటం, ప్రైవేటు భూ వివాదాలను బెదిరించి సెటిల్మెంట్తో సొంతం చేసుకొని వందల కోట్లు దోచుకోవటం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కి పరిపాటిగా మారిందని వివరించారు. ఎన్నికలకు ముందు కుల సంఘాలకు, అసోసియేషన్ కి తన సొంత భూమి ఎకరాలకు ఎకరాలు ఇస్తానని వాగ్దానం చేసి గద్దెనెక్కాక సెంటు భూమి నెత్తిన బెట్టి దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్నటువంటి వ్యక్తులకు ప్రజలు భవిష్యత్తులో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## దళితుల భూములు కబ్జా కాకుండా కాపాడాలి: రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్



పల్నాడు జిల్లా . నరసరావుపేట. నవంబర్ 24. (ప్రజా పాలన ప్రతినిధి. ):గురవాయపాలెం దళితుల భూములను కబ్జా కాకుండా కాపాడాలని ఎట్టి పరిస్థితిలో దళితులకు న్యాయం జరిగేలా చూడాలని తాసిల్దార్ రమణా నాయక్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ ఆదేశించారు. నరసరావుపేట మండలంలోని గురవాయపాలెం చెందిన గన్నేపూడి రత్తయ్యకు పెట్లూరు పాలెం గ్రామంలో 2.90 ఉన్న పొలాన్ని అగ్రవర్ణాల వారు కబ్జా చేశారని దళితులకు న్యాయం చేయాలని ఎంఆర్పిఎస్ఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాదిగ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టరీ ప్రసాద్ కు తెలిపారు.. గురువారం ఎస్సీ కమిషన్ నరసరావుపేట వచ్చిన సందర్భంగా వారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టరీ ప్రసాద్ మాట్లాడుతూ దళితుల భూములను కాపాడి వారికి ఫలాలకు పాస్ పుస్తకాలు పెంచి ఆన్లైన్ చేయాలని తాసిల్దార్ కి తెలిపారు దళితులకు పూర్తి న్యాయం చేయాలని కమిషన్ చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాట్లాడుతూ 1993లో ఉప్పలపాడు కు చెందిన సాగిరెడ్డి కోటి నాగమ్మ ,సాగిరెడ్డి సౌమ్య కు 1.42 ఎకరాల రెండు సెంట్లు రిజిస్టర్ చేయించుకున్నారని ,మిగిలిన భూమి కోసం గర్నెపూడి రాణి గర్నెపూడి ప్రేమ అనువారు వెళుతుంటే వారిపై దౌర్జన్యం చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ మా తాత ఆస్తి మాదిని మా ఆస్తి వైపు మేము వెళుతుంటే పొలంలోకి రానికుండా మాపై దౌర్జన్యం చేస్తున్నారని అన్నారు. కలెక్టర్ మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ తాసిల్దార్ కు పొలం సమస్యను పరిష్కరించే విధంగా ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ నాయకులు గ ర్నపూడి ప్రశాంత్ రాజు , నూనె అంకమ్మరావు, యాకోబు, గర్నెపూడి రాణి, గర్నెపూడి రాహేలు, గర్నెపూడి ప్రేమ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు




నందిగామ నవంబర్ 24 ప్రజా పాలన ప్రతినిధి:పట్టణంలోని 13 ,14 వార్డులలో గడపగడపకు- మన ప్రభుత్వం నిధులు రూ.20 లక్షలతో చేపట్టిన సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులు , సిసి రోడ్ల నిర్మాణ పనులకు శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు గురువారం శంకుస్థావన నిర్వహించారు ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ పట్టణంలో గడపగడపకు విజ యవంతంగా జరుగుతుందని , గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజల స మస్యలు తెలుసుకోవడంతో పాటు , ఆయా సమస్య ల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కలుగుతుందని తెలిపారు ,ముఖ్యమంత్రి వైయస్ జ గన్మోహన్ రెడ్డి చెప్పిన విధంగానే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తయిన గ్రామ లేదా వార్డు సచివాలయ పరిధికి రూ.20 లక్షల నిధులు మంజూ రు చేస్తున్నారని ఆ నిధులతో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు ,పట్టణం లోని 13 – 14 వార్డుల సచివాలయానికి రూ.20 లక్షల ప్రభుత్వ నిధులు మంజూరయ్యాయని , రెండు వార్డు లకు చేరో రూ.10 లక్షలు కేటాయించి అభివృద్ధి పను లు చేపట్టామన్నారు ,పట్టణంలోని పది సచివాలయా లకు గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.2 కో ట్ల రూపాయలు మంజూరు కానున్నాయని చెప్పారు .ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ జ యరాం , కౌన్సిల్ సభ్యులు గద్దె శేషు కుమారి , నాదెం డ్ల నరేంద్ర , గద్దె రమేష్ , నరసింహారావు, మారం అ మరయ్య , షేక్ ఖాలిక్, పాకాలపాటి కిరణ్ , షేక్ జా ఫర్ , మన్నెం దాసు , మండవ పిచ్చయ్య ,మహమ్మద్ మస్తాన్ ,పాములపాటి రమేష్, గుడివాడ సాంబశివ రావు, మురళి, బండారు వెంకట్రావు తదితరులు పా ల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు చేసే సమయంలో రవాణా చార్జీలు ప్రభుత్వమే భరిస్తుంది: కొత్తపేట డివిజన్ ఆర్డిఓ ఎం.ముక్కంటి



అయినవిల్లి నవంబర్ 24 ప్రజాపాలన ప్రతినిధి.:ధాన్యం కొనుగోలు చేసే సమయంలో వాహన రవాణా చార్జీలు ప్రభుత్వ ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్ ద్వారా భరిస్తుందని కొత్తపేట డివిజన్ ఆర్డిఓ ఎం.ముక్కంటి గురువారం అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట డివిజన్ అయినవిల్లి మండలం మడిపల్లి, నేదునూరు గ్రామాలలో ఆర్డీవో ముక్కంటి గురువారం పర్యటించి ఆకస్మికగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ తనిఖీలలో భాగంగా అయినవిల్లి మండలం మడిపల్లి, నేదునూరి గ్రామాల ధాన్య కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ. . ధాన్యం కనుగోలు చేసే సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి, రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చే ధాన్యంను కొనుగోలు చేసి వెంటనే తరలించాలని అన్నారు. రైతుల ధాన్యము సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రం వద్దనే నమోదు చెయ్యాలి అని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. గన్నీ బ్యాగులు, , ధాన్యం తరలించే హమాలీలను అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతుల్లో అపోహాలు ఉన్నాయని, ఆ పోహాలు తొలగించడానికి ప్రతి ధాన్యం కనుగొన్న కేంద్రాన్ని పరిశీలిస్తున్నామని , రైతులు వద్ద నుంచి ధాన్యం మిల్లులకు తరలించే వాహనాలకు ప్రభుత్వమే కిరాయి చెల్లిస్తుందని ఒక వేళ రైతులు వాహనాలను ఏర్పాటు చేసుకుంటే వాటి కిరాయి వారి వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని ఆర్డీవో ముక్కంటి తెలపాలి. అయినవిల్లి మండల ధాన్యం కొనుగోలు రైతుల సమస్యలపై మండల వ్యవసాయ శాఖ అధికారి వై శోభా ఆర్డీవోకు వివరించారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి ఉపసర్పంచ్ పినిపే బుజ్జి , నేదునూరు సర్పంచ్ గుమ్మడి ప్రసాద్ , అయినవిల్లి ఎమ్మార్వో రియాజ్ హుస్సేన్ మండల ఎం ఏ ఓ వై శోభా మరియు పిఏసిఎస్ సెక్రటరీ, అగ్రికల్చర్ అసిస్టెంట్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని సీఎం జగన్ పాలన:ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ నవంబర్ 24 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణంలోని 4 వ వార్డు పరిధిలో గడపగడపకు మన ప్ర భుత్వం కార్య క్రమంలో భాగంగా గురువారం శాసనస భ్యులు మొండితోక జగన్ మోహన్ రావుప్రతి గడప కు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి భవిష్యత్తు తరాలను దృష్టి లో పెట్టుకొని పాలన చేస్తున్నారని , ప్రజలకు మంచి చేయాలని సదుద్దేశంతో సీఎం జగన్ మోహన్ రెడ్డి సా హసోపేత నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగు తున్నారని తెలిపారు , ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల తో పాటు అగ్రవర్ణ మహిళలకు సైతం ముఖ్యమం త్రి జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలతో లబ్ధి చేకూ రుస్తున్నారని గుర్తు చేశారు , పట్టణాలు, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు సీఎం జగన్మోహన్ రెడ్డి పె ద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారని చెప్పారు ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ జ యరామ్ ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,సచి వాలయ సిబ్బంది , వాలంటీర్లు తదితరులు పాల్గొన్నా రు .

## ఒకే కాన్పులో ముగ్గురు కవల పిల్లలు



నందిగామ నవంబర్ 24 ప్రజాపాలన ప్రతినిధిఒకే కాన్పులో ముగ్గురు కవల పిల్లలుజన్మించిన సంఘట న పట్టణంలో గురువారం పద్మశ్రీ హాస్పటల్లో జరిగిం ది.పట్టణానికి చెందిన షేక్ అమీనా భర్త సర్దార్ నిరు పేద కుటుంబంఅమీనా పురిటి నొప్పులతో బాధప డుతూ ఆస్పత్రికి రావటం జరిగింది.ఆమెకు బ్లడ్ శా తం తక్కువగా ఉన్నప్పటికీ వైద్యులు సకాలంలో స్పందించి మానవతాదృక్పధంతో డబ్బులు తీసుకో కుండా , ఆమెకు గురువారం ఉదయం సర్జరీ చేశారు. నిమిషాల వ్యవదిలోనే తొలుథ ఇద్దరు మగ శిశువు లు. ఒక ఆడ శిశువు జన్మించారు. ఒకే కాన్పులో ము గ్గురు కవల పిల్లలు జన్మించటంతో ఆకుటంబ సభ్యు లు ఆనందబాష్పాలతో కేరింతలు కొట్టారుపలువురు ప్రముఖులు ఆతల్లిని, కవల పిల్లలను సందర్శించి శు భాకాంక్షలు తెలిపారు. ఆస్పత్రి వైద్యులు డా.సురేష్, డా.మనోరమ,డా.భరద్వాజ, డా.వెంకటేష్,నర్సులు పాల్గొని వైద్య సేవలు అందించి ముగ్గరు కవల పిల్లల కు జన్మనిచ్చిన మాతృమూర్తిని అభినందించారు.

## కొండవీటి బాబు సత్యసాగర్ భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు



నందిగామ నవంబర్ 24 ప్రజాపాలన ప్రతినిధి పట్టణానికి చెందిన కొండవీటి సత్యసాగర్ మృతి చెందా రు తండ్రి వెంకటరత్నంకు ఈయన తృతీయ కుమారుడు ఇతను 1970 నుండి 78 వరకు స్టూడెంట్స్ ఆర్గనై జేషన్లో క్రియాశీలకంగా పని చేశారు. మీరు మృతికి స్థా నిక శాసనసభ్యులు జగన్మోహన్ రావు విశ్రాంత ఉద్యో గ సంఘ నాయకులు కొండవీటి రత్నం ఐజాక్ పిల్లి జ యరాజు ఎం వై దాసు కిన్నెర రవి పెసరమల్లి శేఖర్ రావు మాజీ ఎంఈఓ కుమార్ తదితరులు ఆయన మృతికి సంతాపం తెలిపారు

## తెలుగుదేశం పార్టీ అద్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం



కొవ్వూరు: ప్రజాపాలన ప్రతినిధి: తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలంలోని తాడిపూడి మరియు పోచవరం రాగోలపల్లి, తుపాకులగుడెం గ్రామంలలో నిన్న జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమము లో తెలుగుదేశం పార్టీ ద్విసభ్య కమిటీ సభ్యులుతో పాటు గ్రామ నాయకులు, కార్యకర్తలుతో కలసి వై సీ పీ ప్రభుత్వం పెంచిన రేట్లు ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి కరపత్రాలు పంచుతూ వివరించటం జరిగింది సందర్భముగా జొన్నల గడ్డ చౌదరి మాట్లాడుతూ వై సీ పీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగి సామాన్య ప్రజలు ఇబ్బందులకుగురువు తున్నా రని ధరలు ఇలాగే కొనసాగితే బడుగు బలహీనర్గాలు అదోగతి పాలవుతారని ఆవేదన వ్యక్తంచేశారు ఈకార్యక్రమంలో నామ శ్రీ రాములు నామన పరమేశ్వర రావు బ్రమిదల బీమరాజు గుండుబోగుల ప్రసాద్ మరియు మండల నాయకులు అభిమానులు కార్యకర్తలుపెద్దసంఖ్యలో పాల్గోన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు కీలకం




గుంటూరు. నవంబర్ 24 ( ప్రజా పాలన ప్రతినిధి): ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు కీలక పాత్ర పోషిస్తుందని ప్రతి ఒక్కరూ ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని గుంటూరు ఆర్డీవో ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం గుంటూరు పలకలూరు రోడ్ లోని విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజనీరింగ్ కాలేజీలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో " సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్" కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. పాతూరి రాధిక పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. ప్రతి పౌరుని చేతుల్లో ఓటు వజ్రాయుధం లాంటిదని దాని ద్వారా మనకి ఇష్టమైన నాయకుని ఎన్నుకోవడానికి వీలు కలుగుతుందని, అలాంటి ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ ఎమ్మార్వో సాంబశివరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కళాశాల విద్యార్థులు, నిరులా విద్యార్థులు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భవాని పాల్గొన్నారు

## ఎలక్షన్స్ సమావేశం



ప్రజాపాలన ప్రతినిధి (నవంబర్24):పల్నాడు జిల్లా నకిరేకల్ మండలం :శ్రీయుత నకరికల్లు తాసిల్దారు గారైన ఎస్.సురేష్ గారు నకరికల్లు మండలము లోని లకు సూపర్ వైజర్ లకు ఎలక్షన్ కు సంబంధించి ఈ రోజు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది, సదరు సమీక్ష సమావేశములో బూత్ లెవల్ అధికారులకు ఓటుకు ఆధార్ లింకు పూర్తి చేయవలసిందిగా మరియు 18 సంవత్సరాలు నిండిన వారిని గుర్తించి ఓటర్స్ గా నమోదు చేయాలి అని, ఓటర్ లిస్ట్ లోని చనిపోయిన, మైగ్రేషన్, డబల్ ఎంట్రీ ఓట్లను నిర్దేశించిన మార్గదర్శక ప్రకారం దరఖాస్తులు పెట్టి కార్యాలయానికి తెలియజేయవలసిందిగా తెలియజేసి ఉన్నారు.

## జగనన్న భూ హక్కు భూ రక్ష హక్కు పత్రాల పంపిణీకి సిద్ధం కావాలి



మచిలీపట్నం కలెక్టరేట్: నవంబర్ 24 : ప్రజాపాలన : వై.ఎస్.ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పత్రాల జారీకి చెందిన పనులను వేగవంతం చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను సిసిఎల్డీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఆదేశించారు.గురువారం మధ్యాహ్నం సిసిఎల్ప్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ సంబంధిత శాఖలకార్యదర్శుల సంయుక్త సమావేశంలో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం (సమగ్ర సర్వే)కార్యాచరణ, అమలు, మ్యుటేషన్, హౌస్ సైట్స్ పై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్ లతో వీడియోకాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు.జిల్లా కలెక్టరేట్ తన ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, డిఆర్డీ ఎం వెంకటేశ్వర్లు, ఎ డి సర్వేగోపాలరాజా తదితరులు పాల్గొన్నారు.సిసిఎల్డీఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, మ్యుటేషన్ కరెక్షన్, ట్రాన్సాక్షన్, చుక్కల భూములు,ఇన్కమ్ సర్టిఫికెట్లు, కోర్ట్ కేసులో పురోగతి, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సిసిఎల్ప్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిజి.సాయిప్రసాద్ సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా రీ సర్వే ర్తవుతుం ఎ సమగ్ర సర్వే పూర్తయిన గ్రామాలలో భూహక్కు దారులకు జగనన్న భూ హక్కు భూ రక్ష పత్రాల జారీకి చర్యలు చేపట్టాలని తెలిపారు. వచ్చే ఏడాదిఫిబ్రవరి నెలాఖరులోపు రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని ఆయన సూచించారు. పూర్తయిన 2 వేల గ్రామాలకుత్వరలో రాష్ట్ర ముఖ్య మంత్రి భూ హక్కు పత్రాలను పంపిణీ చేసే అవకాశం ఉందని తెలిపారు. భూ హక్కు పత్రాలుప్రింటింగ్ పనులను లక్ష్యానికి అనుగుణంగా నిర్దేశించుకొని పూర్తి చేయాలన్నారు. భూ హక్కు పత్రాలను మంజూరుచేయబోయే పట్టాదారుల వివరాలను కలెక్టర్లు క్షుణ్ణంగా పరిశీలించాలని తెలియజేసారు. రీ సర్వే ప్రక్రియలోభాగంగా డ్రాఫ్ట్ ఆర్ ఓ ఆర్, 13 నోటిఫికేషన్స్ కు సంబందించిన పనులను నిర్దేశించిన సమయం లోగా పూర్తికావాలన్నారు. డ్రాఫ్ట్ ఆర్ ఓ ఆర్ అప్లికేషన్ అయిన వెంటనే వెరిఫికేషన్ చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.మ్యూటేషన్స్ కోసం అందిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా నెల లోపు పూర్తి చేసేలా సంబంధిత అధికారులపైచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా మాట్లాడుతూ, భూ సర్వే పనులు జరుగున్నాయన్నారు. జిల్లాలో 502 గ్రామాలలో 100 గ్రామాలు సంపూర్ణంగా పూర్తయ్యాయన్నారు. మిగిలిన సర్వే పనులు వేగవంతం చేస్తామని కలెక్టర్ తెలిపారు.

## పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్



మచిలీపట్నం కలెక్టరేట్ : నవంబర్ 24 : ప్రజాపాలన :జిల్లాలో చెత్తనుండి సంపద కేంద్రాలు నిర్వహణపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులకు సూచించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది గురువారంఅమరావతి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్న శాశ్వతభూహక్కు – భూరక్ష, ఉపాధిహామీ, గ్రామ సచివాలయ, ఆర్ బీకే, హెల్త్ క్లీనిక్ భవనాల నిర్మాణం, జగనన్న స్వచ్ఛ సంకల్పం తదితర పథకాల ప్రగతి జిల్లాల వారీగా సమీక్షించారు.జిల్లా ప్రగతి కలెక్టర్ వీసీలో వివరిస్తూ జగనన్న స్వచ్ఛ సంకల్పం కింద జిల్లాలో గ్రామ సచివాలయాలవద్ద నిర్మించుటకు 404 కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్సు మంజూరు కాగా వీటిల్లో 310 పూర్తి చేసి 77 శాతంప్రగతి సాధించడం జరిగిందని, మిగతా నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో 491 గ్రామపంచాయతీలకు గాను 472 చెత్తనుండి సంపద కేంద్రాలు(ఎస్ఓబ్ల్యూపీసీ) ఇప్పటికే నిర్మించగా మిగతానిర్మాణాలు సత్వరమే పూర్తిచేయాలన్నారు. ఇంటింటికి చెత్త సేకరణలో పనిచేస్తున్న 1713 మందిక్లాప్మిత్రలకు చెల్లింపులు పెండింగ్ క్లియర్ చేయాలన్నారు. జగనన్న స్వచ్ఛసంకల్పం అమలులో ప్రభుత్వలక్ష్యం నెరవేరుటకు ఆయా గ్రామ సర్పంచ్లను భాగస్వామ్యులను చేయాలని కలెక్టర్ అధికారులకుసూచించారు.జిల్లాలో 387 గ్రామ సచివాలయ భవనాలు మంజూరు కాగా 145 పూర్తయ్యాయని, ఆర్బీకే భవనాలు378 మంజూరు కాగా 78 పూర్తి, వైయస్ఆర్ హెల్త్ క్లీనిక్స్ 271 మంజూరు కాగా 52 పూర్తికాగా, మిగతావివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని, ఇవన్ని డిసెంబర్ ఆఖరి నాటికి పూర్తి చేయాలని, ముఖ్యంగా ఇప్పటి వరకుప్రారంభించని భవనాలపై దృష్టి సారించాలని, వచ్చే సమీక్షా సమావేశానికి అన్ని నిర్మాణాలు ప్రారంభించాలనిఆదేశించినట్లు తెలిపారు. ఉపాధిహామీ పథకం కింద జిల్లాలో 2022–23 సంవత్సరం ఇప్పటి వరకు 53 లక్షల పనిదినాలు కల్పనలక్ష్యం కాగా 51.04 లక్షల పనిదినాలు కల్పించి 96.29 శాతం లక్ష్య సాధన జరిగినట్లు తెలిపారు.గ్రామాల్లో గ్రామ కంఠం రీసర్వే పనులకు సంబంధించి స్వామిత్వ కార్యక్రమం క్రింద జిల్లాలో ఇప్పటివరకు 5 గ్రామాల్లో సెక్షన్ 13వ నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు ఆర్వోఆర్ పనులు చురుగ్గాసాగుతున్నాయన్నారు. వీసీలోజడ్పి సిఇఓ జి. శ్రీనివాసరావు, డ్వామా పీడి జివి. సూర్యనారాయణ, డిపిఓ నాగేశ్వరనాయక్, పంచాయత్రెజ్ ఎస్ఇ ఈరాస్వామి, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఇ సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

## ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేనికి పాత్రికేయులు ఘన సత్కారం



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : పాత్రికేయులకు వృత్తి నైపుణ్యాన్ని పెంపొదించేలా కృషి చేయాలని జర్నలిస్ట్ సంఘాలు ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ని కోరారు. యూనియన్ నాయకుల అభ్యర్థనకు ప్రెస్ అకాడమీ ఛైర్మన్ సానుకూలంగా స్పందించారు. ప్రెస్ అకాడమీ ద్వారా జర్నలిస్టుల కోసం జిల్లాల వారీగా అవగాహన సదస్సులతో పాటు సర్టిఫికెట్ కోర్సులు, మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ మీడియాకు సంబంధించిన శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామని ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు తెలిపారు. అయితే సీనియర్ జర్నలిస్టులు ప్రస్తుత అవసరాలకనుగుణంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు ఏ విధమైనటువంటి శిక్షణ ఉపయోగకరంగా ఉంటుందో సూచనలు ఇవ్వాలని కోరారు. అలాగే జర్నలిస్టులు వృత్తి పరంగా ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడి నివారణకు ఆ రంగ నిపుణులతో త్వరలో విజయవాడ ప్రెస్ క్లబ్ లో ఒక సదస్సు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఐజేయూ జాతీయ ఉపాధ్యక్ష్యులు అంబటి అంజనేయులు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష్యులు నిమ్మరాజు చలపతిరావు, ఏపీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ఏపీయూడబ్ల్యూజే కృష్ణా అర్బన్ అధ్యక్ష్యులు చావా రవి, కార్యదర్శి కొండా రాజేశ్వరరావు ఏపీ ఫోటో జర్నలిస్ట్ అసోషియేషన్ అధ్యక్ష్యులు సి.హెచ్ సాంబశివరావుతో పాటు ఆయా సంఘాల జిల్లాల కార్యవర్గ సభ్యులు, పాత్రికేయులు మరియు ప్రెస్ అకాడమీ సెక్రటరీ బాలగంగాధర్ తిలక్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## దివ్య జ్యోతులతో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ



మచిలీపట్నం టౌన్ : నవంబర్ 24 : ప్రజాపాలన :కార్తీక మాసం ముగిసిన సందర్భంగా గురువారం తెల్లవారుజాము నుంచి మచిలీపట్నం నాగులేరు వద్ద వేలాదిమహిళలు పుణ్య స్నానాలు చేసి పోలెమ్మను స్వర్గానికి పంపారు. అరటి డొప్పలలో వెలిగించిన దీపాలు నాగులేరులో వేలాది భకులు వదిలి తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు..తెల్లవారుజామున ఈ దీపాల కాంతుల శోభ మిరుమిట్లుకొలిపింది. నాగులేరులో వేలాది దీపాలు ఒకదాని వెనుక ఒకటి కదలి కదలి వెళ్తూ వినూత్న కాంతులను వెదచల్లాయి. ఈ దీపాలు చీకటిని పారద్రోలాయి. మహిళలు సంప్రదాయ సిద్ధంగా ముత్తైదువులకు వాయనాలు ఇచ్చారు. పోలెమ్మ స్వర్గానికి వెళ్ళే కథను చదివారు. పెద్దలనుంచి ఆశీర్వచనం పొందారు. నాగులేటి వద్ద ఉన్న రసలింగేశ్వరుని సందర్శించారు. ఈ దేవాలయం వద్ద భక్తులు బారులు తీరారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలుగకుండా పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## కార్తీకమాసం ఆఖరి రోజు భక్తులతో కోలాహలంగా మారిన హరిహర క్షేత్రం



తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలంలోని కుమారదేవం లో స్వయంభువుగా వెలసిన శ్రీ రాజ రాజేశ్వరి సమేత అనంత భోగేశ్వరస్వామి, మరియూ ఎక్కడా లేని విధముగా హరి హరులు, (వేంకటేశ్వరస్వామి, ఈశ్వరుడు)వల్లీదేవసేన సుబ్రహ్మణ్యస్వామి, భద్రాద్రి శ్రీరామునిపోలిన రామాలయం, ఆంజనేయ స్వామి వారి ఆలయం, వినాయక ఆలయాలు కొలువైన క్షేత్రంగా ఉండటం ఈ ఊరి ప్రత్యేకత. కార్తీక మాసముఆఖరి రోజు కావడంతో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. జటాజూటదారిగా పరమేశ్వరున్నీ ప్రత్యేకంగా అలంకరించి ఆలయ ప్రధాన అర్చకులు వెలవలపల్లి నరసింహమూర్తి,శివ,కేదార్ లు పూజలు నిర్వహించారు.

## జగన్ ప్రచారం పిచ్చి తారాస్థాయికి చేరింది: బండారు సత్యానందరావు



ఆలమూరు:నవంబర్24, ప్రజాపాలన ప్రతినిధి.:కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం పెనికేరు గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలతో పార్టీ సభ్యత్వాలు,ఓటర్ల జాబితా ముసాయిదాపై సత్యానందరావు గురువారం సాయంత్రం సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.చరిత్రలో నిలిచిపోవాలంటే ఫొటోలతో కాదు, అభివృద్ధి ప్రజా సంక్షేమంతోనే సాధ్యం అని, భూహక్కు పత్రాలపై, పాస్ పుస్తకాలపై, పొలాల్లోని సరిహద్దు రాళ్లపై కూడా జగన్ ఫోటోలు ఉండాలనడం అవివేకం. రైతులకు పాస్ పుస్తకాలు ఇవ్వడ మనేది దశాబ్దాల కాలం నుంచి అమల్లో ఉంది. ఇప్పుడు కొత్తగా జగన్ ఫోటో వేసి పాస్ పుస్తకాలు ఇవ్వడమేంటి? ఖాళీగా ఉన్న భూములను గుర్తించి భూకబ్జాలకు పాల్పడేందుకే భూముల రీసర్వే చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సర్వే సరిహద్దుల చట్టం 1921, భూ హక్కుల చట్టం 1971, రీసర్వే అండ్ ల్యాండ్ రిజిష్టర్ను అనేకసార్లు సవరణ చేసి జగన్ ప్రభుత్వం భూఅక్రమాలకు తెరలేపింది. జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకం అంటే ఏంటి? ప్రజల భూములపై జగన్మోహనరెడ్డి హక్కా? యాజమాన్య హక్కులను మార్చే అధికారం ఎవరిచ్చారు? ప్రభుత్వ తీరు సరికాదు...ఆలమూరు మండలం పెనికేరు గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలతో పార్టీ సభ్యత్వాలు, ఓటర్ల జాబితా ముసాయిదాపై సత్యానందరావు చర్చించారు.. ఈ సందర్భంగా ఆయన వైసిపి ప్రభుత్వ పనితీరుపై పలు విమర్శలుచేశారు.కార్యక్రమంలో గొడవర్తి భాసకరరావు, కోన దత్తుడు, గుడాల ప్రభాకర్, కుడిపూడి వెంకట్రావు, కొమ్ము నారాయుడు, వాసాది శ్రీనివాస్, చొల్లంగి శ్రీనివాస్, కోట గోవిందు, కర్రీ బ్రహ్మాజీ, గోపు కృష్ణమూర్తి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో 28వ రోజు అన్న క్యాంటీన్



బాపట్ల జిల్లా ప్రజాపాలన నవంబర్.24: స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 28వ రోజు అప్పికట్లకు చెందిన ఇనుగంటి గాంధీ,సహకారంతో దాదాపు 350 మంది పేదలకు అన్నవితరణ చేసిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



బాపట్ల జిల్లా ప్రజాపాలన నవంబర్.24: ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరపబడుతున్న కార్యక్రమం లో భాగంగా రేపు అనగా 25 నవంబర్ 2022 న కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం సెగ్మెంట్ లోని కొత్త నందాయ పాలెం గ్రామంలో గౌరవ శాసన సభ్యులు శ్రీ కోన రఘుపతి గారి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించ బడును కావున, బాపట్ల నియోజకవర్గం లోని వైసీపీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని దిగ్విజయం చేయవలసిందిగా కోరడమైనది.తాండ్ర సాంబశివరావుఎంపీటీసీ సభ్యులుమరియు ఆట్ల వెంకటేశ్వరమ్మ అయ్యప్పరెడ్డి సర్పంచ్ కొత్త నందాయ పాలెం.



# మెగాస్టార్ ని ఫాలో అవుతున్న నాగార్జున!

తెలుగు స్టార్స్ గత కొంత కాలంగా మలయాళ రీమేక్ లపై ఆధారపడుతున్నారు. అక్కడ సూపర్ హిట్ అయిన సినిమాలని తెలుగులో రీమేక్ చేస్తూ విజయాల్ని సొంతం చేసుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ విషయంలో కొంత మంది సక్సెస్ అవుతుంటే మరి కొంత మంది యావరేజ్ హిట్ తో సరిపెట్టుకుంటున్నారు. ఇప్పటికే పవన్ కల్యాణ్ 'భీమ్లానాయక్'ని మలయాళ హిట్ ఫిల్మ్ 'అయ్యప్పనుమ్ కోషియుమ్' ఆధారంగా చేసిన విషయం తెలిసిందే. ఇటీవలే ఇదే తరహాలో మలయాళ హిట్ ఫిల్మ్ 'లూసీఫర్' ఆధారంగా మెగాస్టార్ చిరంజీవి 'గాడ్ ఫాదర్' మూవీని చేసిన విషయం తెలిసిందే. మలయాళ హిట్ స్థాయిలో కూడా ఈ మూవీ సక్సెస్ ని సొంతం చేసుకోలేకపోయింది. సల్మాన్ ఖాన్ అతిథి పాత్రలో నటించినా ఈ మూవీని కాపాడలేకపోయారు. దీంతో రీమేక్ లకు ఇక కాలం



చెల్లినట్టేననే కామెంట్ లు వినిపించాయి. అయితే ఆ వార్తలకు షాకిస్తూ మరో స్టార్ మలయాళ రీమేక్ నే నమ్ముకోవడం గమనార్హం. మెగాస్టార్ చిరంజీవి బాటలోనే మరో సీనియర్ హీరో కింగ్ నాగార్జున కూడా మలయాళ రీమేక్ పై కన్నేయడం విశేషం. ఇటీవల స్ట్రెయిట్ స్టోరీస్ తో నాగ్ చేసిన 'వైల్డ్ డాగ్ ' 'ది ఘోస్ట్' సినిమాలు భారీ అంచనాల మధ్య విడుదలై తీవ్ర నిరాశకు గురి చేశాయి. దీంతో నాగ్ రీమేక్ సినిమా అయితే బెటర్ అని ఓ మలయాళ సినిమాపై కన్నేశాడని తెలిసింది. 'పోరింజు మరియమ్ జోస్'. జోజు జార్జ్ ప్రధాన పాత్రలో జోషీ రూపొందించిన ఈ మూవీ ఇది. తెలుగులో కృష్ణంరాజుతో 'అంతిమ తీర్పు' వంటి సంచలన చిత్రాన్ని తెరకెక్కించిన జోషీ ఈ మూవీని రూపొందించారు. 2019లో విడుదలైన ఈ సినిమా అక్కడ సంచలన విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ మూవీని చూసిన నాగార్జున ఇంప్రెస్ అయ్యారట. దీన్ని తెలుగులో రీమేక్ చేయాలని ఫిక్సయ్యారని వార్తలు వినిపిస్తున్నాయి. త్రినాథరావు నక్కిన రూపొందించిన పలు సినిమాలకు రైటర్ గా వ్యవహరిస్తూ వస్తున్న ప్రసన్న కుమార్ బెజవాడ ఈ రీమేక్ తో దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. ఈ రీమేక్ మూవీని శ్రీనివాస సిల్వర్ స్క్రీన్స్ బ్యానర్ పై నిర్మాత శ్రీనివాస చిట్టూరి నిర్మించనున్నారట. ఇటీవల రామ్ తో 'ది వారియర్' నిర్మించి ప్రస్తుతం నాగచైతన్య తో 'కస్టడీ' మూవీలని అందిస్తున్న శ్రీనివాస చిట్టూరి ఈ రీమేక్ ని నిర్మించనున్నారని తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ కి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారని తెలిసింది.

# 'కాంతార' ఓటీటీలోకి వచ్చేసింది కానీ..!




ఈ మధ్య కాలంలో చిన్న సినిమాగా విడుదలై ఊహకందని విజయాన్ని సొంతం చేసుకున్న మూవీ 'కాంతార'. స్టార్ కాస్టింగ్ తో సంబంధం లేకుండా కేవలం మౌత్ టాక్ తో కంటెంట్ కు ప్రేక్షకులు పట్టకట్టిన సినిమా ఇది. ఇందులో నటించి డైరెక్ట్ చేసిన రిషబ్శెట్టి కన్నడ ప్రేక్షకులకు తప్ప తెలుగు తమిళ మలయాళ హిందీ ప్రేక్షకులకు తెలియదు. అసలు పరిచయం లేని నటుడు. కానీ ఈ మూవీతో ఒక్కసారిగా పాన్ ఇండియా స్టార్ గా మారడమే కాకుండా పాన్ ఇండియా డైరెక్టర్ గానూ ప్రశంసల్ని సొంతం చేసుకున్నాడు. ఓ ఊరి ప్రజల్ని వారి నమ్మకాల్ని కాపాడటం కోసం స్వయంగా వారు కొలిచే దేవుడే వారిలో ఒకడిగా వస్తే.. మన చుట్టూ పెరిగిపోతున్న చెడుని అంతం చేస్తే ఏంటనే కథతో ఈ మూవీని తెరకెక్కించిన తీరు మనిషి మరిచిపోతున్న మానవ సంబంధాలని దైవత్వాన్ని మళ్లీ గుర్తు చేసి ఈ మూవీ ప్రేక్షకుల్ని అమితంగా ఆకట్టుకోవడమే కాకుండా సినిమా చివర్లో వచ్చే 15 నిమిషాల సన్నివేశాలు గూస్ బంప్స్ ని తెప్పించి స్పెల్ బౌండ్ అయ్యేలా చేశాయి. దీంతో ఈ సినిమకు ప్రేక్షకులు దేశ వ్యాప్తంగా బ్రహ్మరథం పట్టారు... ఇప్పటికీ పడుతున్నారు. కేవలం 15 కోట్లతో రూపొందిన ఈ మూవీ వరల్డ్ వైడ్ గా ఐదు భాషల్లో ఇప్పటి వరకు రూ. 400 కోట్లకు మించి వసూళ్లని రాబట్టిందంటే ఈ మూవీ ప్రేక్షకులని ఎంతగా ప్రభావితం చేసిందో అర్థం చేసుకోవచ్చు. రానున్న రోజుల్లో రూ. 500 కోట్ల మార్కుని కూడా చేరుకునే అవకాశం వుందని ట్రేడ్ వర్గాలు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ మూవీని థియేటర్లలో చూడని వారు ఓటీటీలో ఎప్పుడెప్పుడు విడుదలవుతుందా? అని ఆశగా ఎదురుచూస్తున్నారు. సినిమాకున్న క్రేజ్ ని దృష్టిలో పెట్టుకుని ఇప్పట్లో ఈ మూవీని ఓటీటీలో రిలీజ్ చేయడం కష్టమనే వార్తలు వినించడం మొదలైంది. అయితే సడన్ గా ఈ మూవీని అమెజాన్ ప్రైమ్ లో విడుదల చేస్తున్నామని ఈ నెల 24 నుంచి స్ట్రీమింగ్ ప్రారంభం కాబోతోందంటూ ప్రకటించి షాకిచ్చారు.

# సుడిగాలి సుధీర్ సినిమా కళ్లు తెరిపిస్తోందా?




కరోనా తరువాత ఆడియన్స్ ఆలోచనా విధానం మారింది. అంతే కాకుండా సినిమా టికెట్ రేట్లు కూడా భారీ స్థాయిలో పురగడం సగటు ప్రేక్షకుడికి థియేటర్ లో సినిమా భారంగా మారింది. దీంతో సెలెక్టీవ్ గా మాత్రమే సినిమాలు చూస్తున్నారు. థియేటర్ల కు పెద్దగా రావడం లేదు. ఓటీటీల ప్రభావం పెరిగిన తరువాత ఈ సంఖ్య మరింగా తగ్గుతూ వస్తుండటంతో థియేటర్లలో విడుదలయ్యే సినిమాలు పెద్దగా ఆదరణకు నోచు కోవడం లేదు. ఇదే సమయంలో కంటెంట్ వున్న సినిమాలకే ప్రేక్షకులు పట్టం కట్టడం మొదలు పెట్టారు. దీంతో క్రేజీ స్టార్ నటించిన సినిమా కూడా థియేటర్లలో పెద్దగా రాణించడం లేదు. వసూళ్లని రాబట్టడానికి ఆపసోపాలు పడాల్సి వస్తోంది. కంటెంట్ లేకపోతే చిరు సినిమా అయినా ప్రేక్షకులు పట్టించుకోవడం లేదు. ఈ విషయం ఆచార్యతో పాటు గాడ్ ఫాదర్ సినిమాల విషయంలో రుజువైంది కూడా. అయితే రీసెంట్ గా విడుదలైన కాంతార బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. అంతే కాకుండా ఇందులో నటించిన హీరో ఎవరో కూడా తెలియకపోయినా సినిమాలో వున్న కంటెంట్ కి ఫిదా అయిన ప్రేక్షకులు ఈ మూవీకి బ్రహ్మరథం పడుతున్నారు.

# శివ కార్తికేయన్.. అందుకే ఈ స్థాయికి వచ్చాడు..!

కోలీవుడ్ వర్సటైల్ హీరో శివ కార్తికేయన్ గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. టీవీ రంగం నుంచి సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన శివ.. కెరీర్ ప్రారంభంలో క్యారక్టర్ ఆర్టిస్టుగా నటించాడు. ఆ తర్వాత హీరోగా మారి వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. వైవిధ్యమైన చిత్రాలు విలక్షణమైన పాత్రలతో శివ కార్తికేయన్ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. సింగర్ గా పాటలు పాడటమే కాదు.. లిరిసిస్ట్ గా పాటలు రాసి మల్టీ టాలెంటెడ్ అనిపించుకున్నారు. అంతేకాదు శివ కార్తికేయన్ ప్రొడక్షన్స్ బ్యానర్ ను స్థాపించి నిర్మాతగానూ సత్తా చాటుతున్నాడు. ఎలాంటి బ్యాగ్రౌండ్ సినీ ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చిన శివ కార్తికేయన్.. తన స్వయం కృషితో ఈ స్థాయికి ఎదిగాడు. సినిమాల్లోకి రావాలని ఆశపడే ఎందరికో ఆదర్శంగా నిలిచాడు. ఎలాంటి పొజిషన్ లో వున్నా.. తమ మూలాలను మర్చిపోకూడదని భావించే వ్యక్తి అతను. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే సిద్ధాంతాన్ని పాటిస్తుంటాడు శివ కార్తికేయన్. సపోర్టింగ్ రోల్స్ చేస్తున్నప్పుడు అందరితో ఎలా ఉండేవాడో.. ఇప్పుడు హీరోగా రాణిస్తున్నప్పుడు కూడా అలానే ఉండటం ఆయనకే చెల్లింది. ఇండస్ట్రీలో పెద్దల పట్ల గౌరవం.. తన తోటి నటీనటులతో స్నేహ భావంతో మెలిగే విధానం శివ కార్తికేయన్ ను అందరిలో ప్రత్యేకంగా నిలిపాయి. తానొక స్టార్ అనే భావన ఏమాత్రం లేకుండా అందరితో కలిసి పోతుంటాడు. అందుకే చిత్ర పరిశ్రమలో శివ ని ఇష్టపడేవారే తప్ప ద్వేషించేవారు ఉండరు.



# రౌడీ స్టార్ లైనప్ లో మరో ఇద్దరు క్రేజీ డైరెక్టర్స్..?

సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ ఈ ఏడాది 'లైగర్' సినిమాతో భారీ డిజాస్టర్ ను చవిచూశారు. దీంతో వీలైనంత త్వరగా సాలిడ్ హిట్ కొట్టి స్ట్రాంగ్ కంబ్యాక్ ఇవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు. అయితే ప్లాన్ చేసుకున్నట్లు ఏమీ జరగడం లేదు. ' ప్రాజెక్ట్ క్యాన్సిల్ అవడం.. 'ఖుషి' సినిమా షూటింగ్ ఆలస్యం అవుతుండటంతో యువ హీరో నెక్ట్స్ మూవీ ఎప్పుడొస్తుందనేది తెలియకుండా ఉంది. శివ నిర్వాణ దర్శకత్వంలో చేస్తున్న 'ఖుషి' సినిమా లేట్ అవుతుండటంతో.. విజయ్ దేవరకొండ కొత్త స్క్రిప్ట్స్ వినే పనిలో ఉన్నారు. ఇందులో భాగంగా 'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి చెప్పిన కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లుగా టాక్ వినిపిస్తోంది. రామ్ చరణ్ ప్రాజెక్ట్ క్యాన్సిల్ అయిన తర్వాత... గౌతమ్ ఇటీవల రౌడీ స్టార్ ని కలిసి తన కథతో మెప్పించినట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో వీడీ మరో డైరెక్టర్ ని లైన్ లో పెట్టుకున్నట్లు చెబుతున్నారు. టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ మరియు విజయ్ దేవరకొండ కాంబినేషనల్ లో ఓ ప్రాజెక్ట్ కన్ఫర్మ్ అయినట్లుగా రూమర్స్ చక్కర్లు కొడుతున్నాయి. హరీష్ గత మూడేళ్ళుగా తన నెక్ట్స్ ప్రాజెక్ట్ కోసం హీరోని వెతుక్కుంటున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో 'భవదీయుడు భగత్ సింగ్' అనే సినిమా అనౌన్స్ చేసారు కానీ.. జనసేన అధినేత ఇతర ప్రాధాన్యతల కారణంగా ఆ చిత్రం ఇప్పటి వరకూ పట్టాలెక్కలేదు. ఈ నేపథ్యంలో ఇటీవల బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ తో సహా పలువురు హీరోల డేట్స్ కోసం ప్రయత్నించినట్లుగా వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు విజయ్ తో చేయడానికి రెడీ అవుతున్నట్లుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. 'ఖుషి' చిత్రాన్ని నిర్మిస్తున్న మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో ఈ సినిమా ఉంటుందని



అంటున్నారు. హరీష్ శంకర్ మాస్ కమర్షియల్ చిత్రాలకు ప్రసిద్ధి చెందారు. ఇప్పుడు విజయ్ దేవరకొండ తో మంచి కమర్షియల్ కథతో సినిమా చేయాలని అనుకుంటున్నారట. కమర్షియల్ సక్సెస్ కోసం ఎదురు చూస్తున్న రౌడీ హీరో.. హరీష్ చెప్పిన స్క్రిప్ట్ కు పాజిటివ్ రెస్పాన్స్ ఇచ్చాడని అంటున్నారు. ఇందులో నిజమెంతో తెలియదు కానీ.. హరీష్ – విజయ్ లది క్రేజీ కాంబినేషన్ అవుతుందని భావించవచ్చు. అదే సమయంలో పవన్ కళ్యాణ్ మరియు హరీష్ శంకర్ సినిమాపై ఆశలు చిగురించినట్లుగా వార్తలు వస్తున్నాయి. పూజ చేసుకోవడానికి గ్రీన్ సిగ్నల్ వచ్చిందని చెబుతున్నారు. దీంతో హరీష్ నెక్ట్స్ మూవీ పవన్ తో ఉంటుందా? విజయ్ తో ఉంటుందా? లేదా మరో స్టార్ హీరోతో వెళ్తారా? అనేది ఆసక్తికరంగా మారింది. 'గద్దలకొండ గణేష్' తర్వాత హరీష్ మరో సినిమా చేయలేదు. వీలైనంత త్వరగా కొత్త ప్రాజెక్ట్ ని సెట్స్ మీదకు తీసుకురావాలని అభిమానులు ఆశిస్తున్నారు.

# చిరు మూవీ అక్కడ రికార్డులు సృష్టిస్తోంది!

మెగాస్టార్ చిరంజీవి నటించిన పొలిటికల్ యాక్షన్ డ్రామా గాడ్ ఫాదర్. మలయాళంలో మోహన్ లాల్ నటించిన లూసీఫర్ ఆధారంగా తెలుగులో రీమేక్ అయిన ఈ మూవీ అక్టోబర్ 5న దీపావళి సందర్భంగా విడుదలైంది. భారీ బడ్జెట్ తో రూపొందిన ఈ మూవీలో బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ కీలక అతిథి పాత్రలో నయనతార సత్యదేవ్ కీలక పాత్రల్లో నటించారు. ఫస్ట్ డే ఫస్ట్ షో నుంచి పాజిటివ్ టాక్ తో పాటు పాజిటివ్ రివ్యూలని దక్కించుకున్నా ఆ తరువాత ఆ స్థాయిలో ప్రేక్షకుల్ని థియేటర్లకు రప్పించలేకపోయింది. థియేట్రికల్ బిజినెస్ పరంగా రూ. 90 కోట్లకు మించి జరిగిన ఈ మూవీ వరల్డ్ వైడ్ గా ఫైనల్ రన్ లో రూ. 120 కోట్ల మేరకు వసూళ్లని రాబట్టిందే కానీ సూపర్ హిట్ అనిపించుకోలేక పోయింది. పైగా ఈ వసూళ్ల వల్ల డిస్ట్రిబ్యూటర్లకు మిగిలింది కూడా ఏమీ లేకపోవడంతో సినిమాని ఫ్లాప్ గా తేల్చారు. సల్మాన్ ఖాన్ అతిథి పాత్రలో నటించినా కూడా ఫలితం నెగెటివ్ గా రావడంతో అంతా అవాక్కయ్యారు. ఇదే సమయంలో కాంతారా రిలీజ్ కావడంతో గాడ్ ఫాదర్ గురించి పట్టించుకున్న వాళ్లే లేకుండా పోయారు. దీంతో మెగా ఫ్యాన్స్ చాలా వరకు అసంతృప్తిని ఫీలయ్యారు. బ్యాక్ టు బ్యాక్ ఆచార్య తరువాత గాడ్ ఫాదర్ కూడా ఇంచు మించి అదే ఫలితాన్ని అందించడంతో మెగా అభిమానుల్లో తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారు. మలయాళ ఒరిజినల్ మూవీ తెలుగు డబ్బింగ్ వెర్షన్ అప్పటికే యూట్యూబ్ లోకి వచ్చేయడం చాలా మంది చూసేయడంతో గాడ్ ఫాదర్ని చూడటానికి ప్రేక్షకులు పెద్దగా ఆసక్తిని చూపించలేదు. తాజాగా ఈ మూవీని నెట్ ఫ్లిక్స్ లో విడుదల చేశారు. అక్కడ కూడా ఆచార్య తరహా ఫలితమే లభిస్తుందని అంతా భావించారు కానీ అందరి అంచనాల్ని తలకిందులు చేస్తూ గాడ్ ఫాదర్ తెలుగు వెర్షన్ టాప్ 3లో హిందీ వెర్షన్ టాప్ 1 లో ట్రెండ్ అవుతూ ఆశ్చర్యపరుస్తోంది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com